APTEL 2009/31957 NEELAGIRI VARTHA TELUGU DAILY neelagirivartha@gmail.com

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక

ఏపీ & తెలంగాణ | ఎడిటర్ : గుంటోజు విష్ణుమూర్తి | శనివారం | 23-11-2024 | సంపుటి : 15 | సంచిక : 138 | పేజీలు : 12 | వెల : 5/-



## మన సంస్కృతిని కాపాడుకుందాం

2లో



## చిలకడోన్ గ్రామంలో తాగునీటి సమస్య

3లో

# బీఆర్ఎస్ ఎమ్మెల్యేల కోసం రేవంత్ బిగ్ స్కెచ్

## ఆపేసిన ఆపరేషన్ ఆకర్ష్‌కు తిరిగి పునరుజ్జీవం

- బీఆర్ఎస్‌కు ప్రధాన ప్రతిపక్ష హోదా పోవటమే టార్గెట్
- సీఎం తర్వాత అంతటి ప్రోటోకాల్ కేసీఆర్‌కు లేకుండా చేయాలనే!
- కేసీఆర్‌ను అసెంబ్లీకి రాకుండా చేసి ఒంటరివాణ్ణి చేసే ఉద్దేశం

చెన్నూరి అన్వేషి, బ్యూరోచీఫ్ – నీలగిరివార్త : బీఆర్ఎస్ ఎంఎల్ఏ లను లాగేసుకోవటానికి రేవంత్ రెడ్డి ముహూర్తం ఫిక్స్ చేసుకుంటున్నట్లు సమాచారం. రాబోయే అసెంబ్లీ శీతాకాల సమావేశాలనాటికి వీలైనంతమంది బీఆర్ఎస్ ఎంఎల్ఏ లను కాంగ్రెస్ లోకి లాగేసుకోవటానికి రేవంత్ బిగ్ స్కెచ్ వేస్తున్నారు. ఇప్పటికే బీఆర్ఎస్ నుండి రేవంత్ పదిమంది ఎంఎల్ఏలను లాగేసుకున్న విషయం తెలిసిందే! కోర్టుకేసులకారణంగా ఫిరాయింపుల కు తాత్కాలికంగా బ్రేక్ ఇచ్చారు. పదిమంది ఎంఎల్ఏల ను లాగేసుకున్న తర్వాత కారుపార్టీ ఎంఎల్ఏలు కేపీ వివేకానంద్ గౌడ్, పాడి కౌశిక్ రెడ్డిలు హైకోర్టులో పిటీషన్లు దాఖలుచేశా-రు. బీఆర్ఎస్ లో నుండికాంగ్రెస్ లోకి ఫిరాయించిన ఎంఎల్ఏలు కడియం శ్రీహరి, తెల్లం వెంకటరావుపైన వెంటనే అనర్హత వేటు వేయాలని వీళ్ళు కోరారు. అన ర్హత వేటు వేసేట్లుగా స్పీకర్ ను ఆదేశించాలని వీళ్ళు కోరారు. శుక్రవారం డివిజన్ బెంచ్ ఈ కేసులో తీర్పిచ్చింది. అనర్హత కేసు విషయంలో స్పీకర్ ను ఏ విధంగాను నిర్దేశించలేమని చెప్పింది. గతంలో ఫిరాయింపు ఎంఎల్ఏలపై నాలుగువారాల్లోగా నిర్ణయం తీసుకోవాలని స్పీకర్ ను సింగిల్ బెంచ్ ఆదేశించింది. అయితే సింగిల్ బెంచ్ తీర్పును ఫిరాయింపు ఎంఎల్ఏలు డివిజన్ బెంచ్ లో సవాలుచేశారు. అలాగే అసెంబ్లీ కార్యదర్శి కూడా సింగిల్ బెంచ్ తీర్పును కొట్టేయాలని కేసు వేశారు. ఫిరాయింపు ఎంఎల్ఏల అనర్హత వేటు, నాలుగు వారాల్లోగా స్పీకర్ నిర్ణయం అంటు సింగిల్ బెంచ్ ఇచ్చిన ఆదేశాలను డివిజన్ బెంచ్ కొట్టేసింది. ఎంఎల్ఏల అనర్హత వేటు విషయంలో ఫైనల్ నిర్ణయం స్పీకర్ దే అని తేల్చిచెప్పేసింది. ఫలానా సమయంలోగా నిర్ణయం తీసుకోవాలని కోర్టు స్పీకర్ ను ఆదేశించేందుకు లేదని తేల్చేసింది. ఫిరాయింపు ఎంఎల్ఏలపై అనర్హత వేటు ఎప్పుడు వేయాలన్న నిర్ణయం సంపూర్ణంగా స్పీకర్ దే అని డివిజన్ బెంచ్ స్పష్టంగా చెప్పేసింది. రేవంత్ రెడ్డిలో కూడా ఫుల్లు జోష్ నింపింది. కోర్టులో దాఖలైన కేసు తీర్పు చూసుకున్న తర్వాత ఫిరాయింపులకు ముహూర్తం పెడదామని రేవంత్ కాస్త బ్రేకు తీసుకున్నారు. తాజా తీర్పుతో ఫిరాయింపు ఎంఎల్ఏల విషయంలో తాము జోక్యం చేసుకునేది లేదని కోర్టు తేల్చేయటం రేవంత్ చర్యలకు ఊతమిచ్చినట్లే అయ్యింది. దాదాపు రెండునెలల క్రితం ఆపేసిన ఆపరేషన్ ఆకర్ష్ కు రేవంత్ మళ్ళీ స్కెచ్ వేయ-ంబోతున్నారు. 2023 అసెంబ్లీ

మిగతా 2వ పేజీలో...



### పార్టీ మారిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు ఎదురుదెబ్బ

- సింగిల్ బెంచ్ తీర్పును కొట్టేస్తూ హైకోర్టు సంచలన తీర్పు
- స్పీకర్ నిర్ణయంపై పార్టీ మారిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేల భవిష్యత్తు



2లో

# అదానీ ఒప్పందాలలో అవినీతి మరకలే ఎక్కువ

- మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఉపనేత కేటీఆర్ ఆరోపణ
- రేవంత్, అదానీ ఒప్పందాలు రాహుల్‌కు తెలియవా?
- అదానీని గజదొంగ అన్న రేవంత్ రెడ్ కార్పెట్
- కాంగ్రెస్ తీరు ఢిల్లీలో ఒక నీతి, గల్లీలో మరో నీతి?
- తాము అధికారంలో ఉన్న పదేళ్లలో అదానీకి అవకాశమివ్వలేదు
- అదానీపై విమర్శలుచేసే రాహుల్ రాష్ట్రంలో పెట్టుబడులకు సమ్మతేనా?

బ్యూరోచీఫ్ - నీలగిరివార్త : మంత్రివర్గ విస్తరణకే పర్మిషన్ ఇవ్వని కాంగ్రెస్ హైకమాండ్ కు తెలంగాణలో రేవంత్ సర్కార్ అదానీతో కుదిరిన ఒప్పందాల గురించి తెలియవా? అని ప్రశ్నించారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్. తెలంగాణభవన్ లో నేడు మీడియా తో మాట్లాడుతూ, రోజూ అదానీపై విమర్శలు చేస్తున్న రాహుల్ తెలంగాణ లోఅదానీ పెట్టుబడుల్ని సమర్థిస్తున్నారా? అని అడిగారు. మహారాష్ట్రలో అదానీని గజదొంగ అన్న రేవంత్ రెడ్డి ఇక్కడ ఆయనకు గజమాల వేసి స్వాగతం పలికారని, అదానీకి రెడ్ కార్పెట్ వేస్తున్నారని దుయ్యబట్టారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్న 10 సంవత్సరాల్లో అదానీకి అవకాశం ఇవ్వలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే రాష్ట్రంలో రూ. 12,400 కోట్ల ఒప్పందం చేసుకున్నారన్నారు. బడేభాయ్ ఆదేశాలను చోటేభాయ్ అమలు చేశారని విమర్శించారు. కాంగ్రెస్ తీరు ఢిల్లీలో ఒక నీతి, గల్లీలో మరో నీతి అన్నట్లు ఉందన్నారు. హైదరాబాద్ లో ఉన్న కోహినూర్ హోటల్ లో పొంగులేటి, అదానీ రహస్యంగా సమావేశం

మిగతా 2వ పేజీలో...



### అదానీతో రేవంత్ ఒప్పందాలు రద్దు చేయాలి

- రాహుల్ గాంధీకి కేటీఆర్ డిమాండ్
- రాహుల్ గాంధీకి చిత్తశుద్ధి ఉంటే రద్దు చేస్తున్నట్లు ప్రకటన చేయాలన్న కేటీఆర్
- స్కిల్ యూనివర్సిటీకి అదానీ ఇచ్చిన రూ.100 కోట్లు వెనక్కివ్వాలని డిమాండ్
- అదానీతో రేవంత్ దోస్తీ అధిష్ఠానానికి తెలిసే జరుగుతోందా? అని కేటీఆర్ ప్రశ్న

2లో



### డిసెంబర్లో రైల్వే గుర్తింపు సంఘం ఎన్నికలు

- 4,5 తేదీలలో పోలింగ్.
- పోటీలో 6 గుర్తింపు యూనియన్లు
- హోరాహోరీ ప్రచారాలు
- స్వాతంత్రానికి ముందు నుంచి కార్మిక పోరాటాలు చేస్తున్న మజ్దూర్ యూనియన్.
- మజ్దూర్ యూనియన్‌లోకి ఇతర సంఘాల నేతల వలసల జోరు.
- ఆందోళనలో ఇతర కార్మిక సంఘాలు.
- మజ్దూర్ యూనియన్ గెలుపు నల్లేరు పై నడకే.
- అన్నీ బ్రాంచుల్లో ఎర్ర జెండా ఎగరవేయడమే లక్ష్యంగా ప్రచారంలో దూసుకుపోతున్న మజ్దూర్ యూనియన్.

2లో

# మనసు చంపుకొని పనిచేయాల్సి వస్తోంది

- ఇళ్లను కూల్చాల్సిన అవసరం లేదన్న హైడ్రా కమిషనర్ రంగనాథ్
- తప్పుడు అనుమతులు ఇచ్చిన ఇళ్లను మాత్రమే హైడ్రా కూల్చింది
- చెరువుల పరిరక్షణ కోసం అవసరమైన చర్యలు చేపడతాం!
- హైడ్రా పనితీరుతో ప్రజల్లో అవగాహన పెరిగింది.

బ్యూరోచీఫ్ - నీలగిరివార్త : అక్రమ నిర్మాణాల విషయంలో మానవత్వంతో ఆలోచిస్తే సమాజమంతా బాధపడాల్సి వస్తుం దని కొన్నిసార్లు మనసును చంపుకొని పని చేయాల్సి వస్తోందని హైడ్రా కమిషనర్ రంగ నాథ్ అన్నారు. హైదరాబాద్ లో శుక్రవారం నిర్వహించిన మీడియా సమావేశం లో ఆయన మాట్లాడారు. ఎఫ్టీఎల్ పరిధిలోని అక్ర మ నిర్మాణాలు తొలగించడం సహా చెరువు ల్లోకి కొత్త నిర్మాణాలు రాకుండా అడ్డుకోవ డమే తమ బాధ్యత అని హైడ్రా కమిషనర్



రంగనాథ్ తెలిపారు. చెరువులను పునరుద్ధ రించాలంటే ఇళ్లను కూల్చాల్సిన అవసరం లేదన్నారు. చెరువులో నీటి

మిగతా 2వ పేజీలో...

# కేబినెట్ విస్తరణకు కౌంట్ డౌన్!


- పరిశీలనలో ఉన్న పేర్లు ఇవేనా?
- 6 పదవుల కోసం 10 మంది పోటీ
- విస్తరణ తర్వాత అసెంబ్లీ సమావేశాలు
- ఆసక్తికరంగా రాష్ట్ర రాజకీయాలు

బ్యూరోచీఫ్ - నీలగిరివార్త : ఎప్పుడెప్పుడా అనిఎదురుచూస్తున్న కేబినెట్ విస్తరణకు కౌంట్ డౌన్ స్టార్ట్ అయింది. ప్రభుత్వం ఏర్పడి ఏడాది కావస్తుండటంతో దానికంటే ముందే ముహూర్తం ఫిక్స్ కానుంది. ఆ తర్వాత అసెంబ్లీ సమావేశాలు డిసెంబర్ 9 నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ సమావేశాల్లో



రైతు, కులగణన సర్వే,మరియు ఆర్ ఓఆర్ చట్టంపై చర్చ జరగనుంది. ప్రభుత్వం ఇప్పటికే అనేక కీలక అంశాలను ఈ సమావేశాల్లో ముందుకు తీసుకురావడానికి సిద్ధమవుతోంది. డిసెంబర్ 7తో రేవంత్ రెడ్డి ప్రభుత్వం తన పదవీకాలంలో ఏడాది పూర్తి చేయనుంది. ఈ సందర్భంగా మంత్రివర్గ విస్తరణకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. మహారాష్ట్ర ఎన్నికల ఫలితాల అనంతరం ఈ ప్రక్రియ వేగం పుంజుకోనుందని తెలుస్తోంది. నిజామాబాద్, ఆదిలాబాద్, హైదరాబాద్, రంగారెడ్డి వంటి జిల్లాలకు ప్రస్తుతం కేబినెట్‌లో ప్రాతినిధ్యం లేకపోవడం, విస్త-రణను మరింత కీలకంగా మారుస్తోంది. ఈ మంత్రివర్గ విస్తరణలో మైనార్టీలకు ప్రాధాన్యత ఇవ్వాలని యువతకు అధిక అవకాశాలు కల్పించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ముఖ్యంగా

మిగతా 2వ పేజీలో...



# ప్రధాని మోదీ ధింకింగే సెపరేటు!

- వరుస విదేశీ పర్యటనల జోరు
- భారత చరిత్రను తెలిపేలా నేతలకు బహుమతులు
- దేశ సంస్కృతి సంప్రదాయాలు ఉట్టిపడేలా
- దేశ గౌరవం అక్కడ చిరకాలం నిలిచిపోయేలా
- తనతోపాటు దేశం నలుమూలల నుంచి ప్రత్యేకమైన బహుమతులు
- ఈ అద్భుతమైన కళాఖండాలను ప్రధాని మోదీ ఎవరెవరికి?

2లో



## టిఆర్ఆర్ ఆసుపత్రిని సందర్శించిన మాజీ మంత్రులు

2లో

# పార్టీ మారిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు ఎదురుదెబ్బ

- సింగిల్ బెంచ్ తీర్పును కొట్టేస్తూ హైకోర్టు సంచలన తీర్పు
- స్పీకర్ నిర్ణయంపై పార్టీ మారిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేల భవిష్యత్తు



**బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :**
పార్టీమారిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు ఎదురుదెబ్బ తగిలింది. హైకోర్టు సంచలన తీర్పు ఇచ్చింది. ఎమ్మెల్యే ల అనర్హత పిటిషన్ పై హైకోర్టు తీర్పు ఇచ్చింది. స్పీకర్ తుది నిర్ణయం తీసుకోవాలని హైకోర్టు డివిజన్ బెంజ్ ఆదేశించింది. స్పీకర్ కు ఏలాంటి టైం బాండ్ లేదని పేర్కొంది హైకోర్టు. రీజనబుల్ టైంలో స్పీకర్ నిర్ణయం తీసుకోవాలన్న హైకోర్టు స్పీకర్ తుది నిర్ణయం తీసుకోవాలని పేర్కొంది. నాలుగు వారాల్లో స్పీకర్ నిర్ణయం తీసుకోవాలన్న సింగిల్ బెంచ్ తీర్పును కొట్టేసింది హైకోర్టు. దీంతో ఇప్పుడు తెలంగాణ స్పీకర్ నిర్ణయంపై పార్టీ మారిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేల భవిష్యత్తు ఉంటుంది. ఈ లెక్కన పార్టీ మారిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేల సభ్యత్వం రద్దు కానుందని విశ్లేషకులు అంటున్నారు. కాగా, బీఆర్ఎస్ పార్టీ నుంచి గెలిచి కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లిన వారిలో కడియం శ్రీహరి, తెల్లం వెంకట్రావ్, ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ ఉన్నారు.



# మన సంస్కృతిని కాపాడుకుందాం

**26న టిటిడి ఆవరణలో కార్తీక దీపోత్సవం**

**కరీంనగర్ - నీలగిరివార్త :**
మన సంస్కృతి, సాంప్రదాయ, ఆచార వ్యవహారాలకు ప్రపంచంలోనే ప్రత్యేక గుర్తింపు ఉందని బిజెపి నేత పి. సుగుణాకర్ రావు అన్నారు. దాని విశిష్టతను చాటి చెప్తూ భావితరాలకు అందజేయాలనే ఉద్దేశ్యంతో ఈనెల 26న కరీంనగర్ తిరుమల తిరుపతి దేవస్థానం కళ్యాణ మండపంలో కార్తీక దీపోత్సవాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. శుక్రవారం గాంధీరోడ్ లోగల టిటిడి కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ బ్రహ్మశ్రీ పురాణం మహేశ్వర శర్మ నిర్వహణ సారథ్యంలో అంగరంగ వైభవంగా కార్తీక దీపోత్సవం నిర్వహిస్తున్నామని చెప్పారు. మన సాంప్రదాయాలలో కార్తీక మాసానికి చాలా విశిష్టత ఉందని శివ,కేశవులు ఇరువురిని ఆరాధించడం ఈ మాసం ప్రత్యేకత అని గుర్తుచేశారు. చీకటిని తొలగించి వెలుగుని నింపినట్లు సమాజంలోని చెడును తొలగించి మంచిని ప్రోత్సహించుటయే దీపోత్సవ లక్షమని స్పష్టం చేశారు. ప్రతి పండుగ, ఆచారం మానవాళి హితం కోసమే మన పూర్వీకులు ప్రారంభించారని, అలాంటి వారసత్వాన్ని మన భావితరాలకు అందజేయాలనే తపనతో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు. గత మూడు సంవత్సరాలుగా ఆధ్యాత్మిక భావనతో, సాంస్కృతి, సాంప్రదాయ వైభవాన్ని తెలియపరిచే విధంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. దిపోత్సవ కార్యక్రమానికి వచ్చే మహిళలకు ప్రమిదలు, నూనె, వత్తులు ఉత్సవ సమితి ద్వారా అందజేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి రాజకీయాలతో సంబంధం లేదని, ధర్మ బద్ధంగా, సంప్రదాయాలకు అనుగుణంగా, ఆధ్యాత్మిక భావాలకు తగ్గట్టుగా చేపట్టడం జరుగుతుం దన్నారు. సమావేశంలో దీపోత్సవ సమితి వ్యవస్థాపక సభ్యులు గంప జగన్, హరికుమార్ గౌడ్, బేతి మహేందర్ రెడ్డి, మారుతి, తాడూరి బ్రహ్మం, జెడి భగవాన్, పసుల మహిపాల్, కామారపు నరహరి, పిట్ల స్వామి, తోట రాజేందర్, మొలగూరి కిషోర్, నడిగొట్టు కుమార్, పరశురాములు, కాచం రాజేశ్వర్, భాగ్య, శైలజ పాల్గొన్నారు.

## టిఆర్ఆర్ ఆసుపత్రిని సందర్శించిన మాజీ మంత్రులు

**ఖమ్మం, నీలగిరివార్త :**
మాజీ మంత్రులు తన్నీరు హరీష్ రావు, గంగుల కమలాకర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తదితర ప్రముఖులతో కలిసి ఖమ్మం నగరంలోని వైరా రోడ్డులో ఇటీవల ప్రారంభమైన టీఆర్ఆర్ ఆర్థో, యాక్సిడెంట్ కేర్ యూనిట్ ను శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆస్పత్రిని నెలకొల్పిన డాక్టర్ తోట లక్ష్మణ్ కుమార్, తోట రమేష్,వారి తల్లిదండ్రులు రామారావు, గోవిందమ్మలకు హరీష్ రావు, కమలాకర్, రవిచంద్రలు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. డాక్టర్ లక్ష్మణ్ కుమార్ అతిథులు హరీష్ రావు, కమలాకర్, రవిచంద్రలకు పుష్పగుచ్ఛాలిచ్చి శాలువాలతో సత్కరించి వారి ఆశీస్సులు అందుకున్నారు. ఈ హాస్పిటల్ దినదినం అభివృద్ధి చెంది ఉచిత పేద ప్రజలకు సేవలు చేసి ఖమ్మంలో మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించుకోవాలని ఈ సందర్భంగా వారు మనసారా డాక్టర్ గాని ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో తోట రమేష్ కుమార్ వంగాల వెంకట్ మాజీ కౌన్సిలర్ చేతి కృష్ణ కృష్ణా నాయక్ బాబా అమాలి మేస్తిరి, రమేష్ హాస్పటల్ సిబ్బంది రవీందర్ గుత్తి నవీన్ నల్ల మోతు కోటయ్య తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## మనసు చంపుకొని పనిచేయాల్సి వస్తోంది

మొదటిపేజీ తరువాయి..
విస్తీర్ణం, సర్వే ఆఫ్ ఇండియా మ్యాప్లు, విలేజ్ మ్యాప్లను కూడా పరిగణనలోకి తీసుకుంటామన్నారు.

**తప్పుడు అనుమతులు ఇచ్చిన ఇళ్లను మాత్రమే హైడ్రా కూల్చేసింది..**
అమీన్పూర్ చెరువు తూములు మూసివేయడం వల్లే లేఅవుట్లు మునిగాయి. ఎఫ్టీఎల్ లెవల్ పరిగణనలోకి తీసుకుని చెరువులు సర్వే చేయిస్తాం. తప్పుడు అనుమతులు ఇచ్చినవి, అనుమతులు రద్దు చేసిన ఇళ్లను మాత్రమే హైడ్రా కూల్చివేసింది. అనుమతులు లేకుండా ఉన్న ఇళ్లు పెద్దవాళ్లవైనా, పేదలవైనా కూల్చక తప్పదు. కొంతమందిపై చర్యలు తీసుకోవడం వల్లే హైడ్రా చేసే పని అందరికీ తెలిసింది. ప్రజల్లో ఎఫ్టీఎల్, బఫర్ జోన్లపై అవగాహన వచ్చింది. దీనిపై చర్చ కూడా జరుగుతోంది. ఎఫ్టీఎల్ పరిధి నిర్ధారించాక ఏదైనా నిర్మాణం చేపడితే అలర్ట్ వస్తుంది. అక్రమ నిర్మాణాల నియంత్రణకు అత్యాధునిక సాంకేతికత వినియోగిస్తున్నాం. ఇప్పటివరకూ ఎన్నో ఆక్రమణలు జరిగాయి. ఇకపై ఎలాంటి ఆక్రమణలు జరగకుండా అడ్డుకోవడమే ప్రభుత్వ ఉద్దేశం. హైడ్రా పనితీరుతో ప్రజల్లో అవగాహన పెరిగింది. చెరువులు, ఆక్రమణలకు గురి కాకుండా స్థానికులు కూడా నిఘా పెడుతున్నారు. అని రంగనాథ్ పేర్కొన్నారు.

## బీఆర్ఎస్ ఎమ్మెల్యేల కోసం రేవంత్ బిగ్ స్కెచ్

మొదటిపేజీ తరువాయి..
ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుచుకున్న 39 మంది ఎంఎల్ఏల్లో ఇప్పటికే పదిమందిని లాగేసుకున్నారు. మిగిలిన 29 మందిలో ఎంతమందిని వీలైతే అంతమందిని లాగేసుకోవాలన్నది రేవంత్ టార్గెట్. ఈ టార్గెట్ వెనుక పెద్ద కథే ఉంది. అదేమిటంటే అసెంబ్లీలో ఇపుడు బీఆర్ఎస్ కు ప్రధాన ప్రతిపక్షమనే హోదా ఉంది. బీఆర్ఎస్ ప్రధాన ప్రతిపక్షం కాబట్టి దాని అధినేత కేసీఆర్ ప్రధాన ప్రతిపక్ష నేత హోదాలో ఉన్నారు. ప్రధాన ప్రతిపక్ష నేత హోదా అంటే ప్రోటోకాల్ లో ముఖ్యమంత్రి తర్వాత అంతటి ప్రాధాన్యత ఉంటుంది. ప్రభుత్వ కార్యక్రమాల్లో ముఖ్యమంత్రి తర్వాత స్థానం క్యాబినెట్ మంత్రి హోదాతో ప్రధాన ప్రతిపక్ష హోదా నేతకే దక్కుతుంది. ఈ లెక్కప్రకారం రేవంత్ తర్వాత స్థానం కేసీఆర్ కు ప్రధాన ప్రతిపక్ష నేత హోదా రద్దవుతుంది. అప్పుడు కేసీఆర్ మిగిలిన ఎంఎల్ఏ ల్లాగే ఉండాలి. క్యాబినెట్ హోదా ఉండి, ప్రధాన ప్రతిపక్ష నేతగానే కేసీఆర్ అసెంబ్లీకి రావటంలేదు. అలాంటిది అన్నీ హోదాలు కోల్పోయిన తర్వాత అసెంబ్లీకి వస్తారా ? కేసీఆర్ ను అసెంబ్లీకి దూరంగా ఉంచటమే రేవంత్ కు కావాల్సింది. అందుకనే ఆపరేషన్ ఆకర్ష్ కు తెరలేపింది. మధ్యలో కోర్టులో కేసులు పడటంతో ఫిరాయింపులకు బ్రేకులు వేశారు. కోర్టు తాజా తీర్పుతో రేవంత్ మళ్ళీ ఆపరేషన్ ఆకర్ష్ కు ముహూర్తం పెట్టబోతున్నారు. ఇపుడు బీఆర్ఎస్ ఎంఎల్ఏలు కూడా నిర్భయంగా కాంగ్రెస్ లోకి ఫిరాయించేస్తారనటం లో సందేహంలేదు. ఈసారి ఎలా ఇంకెంతమందిని లాగేసుకుంటారో? చూడాలి.

## కేబినెట్ విస్తరణకు కౌంట్ డౌన్!

మొదటిపేజీ తరువాయి..
ముదిరాజ్ సామాజిక వర్గానికి ఒక బెర్త్ ఖచ్చితంగా ఇస్తామని సీఎం హామీ ఇచ్చారు. విస్తరణలో తోడుగా కొన్ని శాఖల మార్పు కూడా ఉండే అవకాశం ఉంది.
మొత్తం 6 మంత్రివర్గ స్థానాల కోసం 10 మంది ఎమ్మెల్యేలు పోటీ పడుతున్నారు. ఆదిలాబాద్ నుంచి ప్రేమ్ సాగర్ రావు, గడ్డం వివేక్, గడ్డం వినోద్, నిజామాబాద్ నుంచి సుదర్శన్ రెడ్డి, మదన్ మోహన్ రావు,మహబూబ్ నగర్ మక్తల్ నుండి వాకిటి శ్రీహరి పేర్లు పరిశీలన లో ఉన్నాయి. ఎస్టీ కోటాలో బాలునాయక్, నల్లగొండ జిల్లాలో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి బలమైన ఆశావహులుగా ఉన్నారు. ఇదిలా ఉంటే రాష్ట్రంలో త్వరలోనే పంచాయతీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఆసరా పెన్షన్, రైతు భరోసా వంటి పథకాల అమలుకు ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. ఈ పథకాలు ప్రజల్లో ప్రభుత్వం పై నమ్మకాన్ని పెంచేందుకు దోహదపడతాయని భావిస్తోంది. ఇదిలా ఉంటే కొండపోచమ్మ సాగర్ సమీపంలోని హరీష్ రావు ఫాంహౌస్ పై విచారణను ప్రభుత్వం ప్రారంభించింది. ఈ చర్యతో రాజకీయ వాతావరణం మరింత వేడెక్కనుంది. ఇవన్నీ రాష్ట్ర రాజకీయాల్లో ఆసక్తికరంగా మారాయి. డిసెంబర్ సమావేశాలు, మంత్రివర్గ విస్తరణపై అందరి పోకస్ ఉంది.

# అదానీతో రేవంత్ రెడ్డి ఒప్పందాలు రద్దు చేయాలి

- రాహుల్ గాంధీకి కేటీఆర్ డిమాండ్
- రాహుల్ గాంధీకి చిత్తశుద్ధి ఉంటే రద్దు చేస్తున్నట్లు ప్రకటన చేయాలన్న కేటీఆర్
- స్కిల్ యూనివర్సిటీకి అదానీ ఇచ్చిన రూ.100 కోట్లు వెనక్కివ్వాలని డిమాండ్
- అదానీతో రేవంత్ దోస్తీ అధిష్ఠానానికి తెలిసే జరుగుతోందా? అని కేటీఆర్ ప్రశ్న




**హైదరాబాద్ - నీలగిరివార్త :**
రాహుల్ గాంధీకి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా... అదానీతో రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేసుకున్న అన్ని ఒప్పందాలను రద్దు చేసుకుంటున్నట్లు ప్రకటించాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ... స్కిల్ యూనివర్సిటీకీ అదానీ ఇచ్చిన రూ.100 కోట్లను వెనక్కి ఇవ్వాలన్నారు. తెలంగాణ ప్రయోజనాలను అదానీకి తాకట్టు పెట్టడం సరికాదన్నారు. మన కంటే చిన్న... పేద దేశమైన కెన్యా అదానీతో అన్ని వ్యాపార సంబంధాలను రద్దు చేసుకుందన్నారు. మరి తెలంగాణలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం అదానీతో కుదిరిన ఒప్పందాలను ఎందుకు రద్దు చేసుకోవడం లేదో రాహుల్ గాంధీ చెప్పాలన్నారు. అదానీ నుంచి ఎంత మేర ఆశించి తెలంగాణ ప్రభుత్వం ఒప్పందాలు కుదుర్చుకుందని ప్రశ్నించారు. దేశవ్యాప్తంగా అదానీపై విమర్శలు చేస్తున్న రాహుల్ గాంధీ... రేవంత్ రెడ్డికి ఫోన్ చేసి అదానీతో ఒప్పందాలు రద్దు చేసుకోవాలని డిమాండ్ చేశారు. తాము అధికారంలో ఉన్న పదేళ్లు అదానీ తెలంగాణకు రాకుండా నిలువరించామన్నారు. కానీ కాంగ్రెస్ అధికారంలోకి రాగానే రేవంత్ రెడ్డి అదే అదానీతో దోస్తీ చేస్తుంటే రాహుల్ గాంధీ ఎందుకు నిలువరించడం లేదన్నారు. ఢిల్లీలో అదానీతో కొట్లాడుతున్న కాంగ్రెస్... తెలంగాణలో మాత్రం ఎందుకు దోస్తీ చేస్తోందన్నారు. అదానీతో దేశానికి నష్టమని చెప్పిన రాహుల్ గాంధీ... ఆయనతో తెలంగాణకు కూడా నష్టం కాదా? చెప్పాలన్నారు. కాంగ్రెస్ అధిష్ఠానం మాట కాదని.. వారి మాటను పెడచెవిన పెట్టి అదానీ సామ్రాజ్యానికి రేవంత్ రెడ్డి రెడ్ కార్పెట్ పరుస్తున్నారా? అని నిలదీశారు. అదే జరిగితే మాత్రం రేవంత్ రెడ్డిపై చర్యలు తీసుకుంటారా? లేదా? చెప్పాలన్నారు. స్కిల్ యూనివర్సిటీ కోసం రేవంత్ రెడ్డి అదానీ నుంచి రూ.100 కోట్లు స్వీకరించారని, ఇది తప్పా? కాదా? రాహుల్ గాంధీ చెప్పాలన్నారు. ఢిల్లీలో ప్రధాని మోదీ అవినీతిపరుడు అంటున్న రాహుల్ గాంధీ... తెలంగాణ సీఎంను నీతిమంతుడు అని ఎలా అంటారని నిలదీశారు. అదానీతో వ్యాపార సంబంధాలు రాహుల్ గాంధీకి తెలిసి జరిగితే... ఇది ఆయన డబుల్ స్టాండ్కు నిదర్శమని విమర్శించారు. రాహుల్ గాంధీ మాటలు పెడచెవిన పెట్టి రేవంత్ రెడ్డి సొంతగా అదానీతో దోస్తీ చేస్తున్నారంటే ఆయనపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అదానీని అరెస్ట్ చేయాలని ఓ వైపు రాహుల్ గాంధీ చెబుతుంటే, అదే అదానీతో ఎందుకు ఎంవోయూలు కుదుర్చుకుంటున్నారో రేవంత్ రెడ్డి కూడా చెప్పాలన్నారు. అదానీ... రాజకీయాల్లో కూడా జోక్యం చేసుకుంటున్నట్లుగా వార్తలు వస్తున్నాయని, మహారాష్ట్రలో ఎన్సీపీ రెండుగా కావడంలో ఆయన పాత్ర ఉందని తెలిసిందన్నారు. ఇటీవల కోహినూర్ హోటల్లో అదానీతో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సమావేశమయ్యారని, కాబట్టి దీనిపై వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ మంత్రులు బీజేపీ వాషింగ్ మిషన్లోకి వెళుతున్నారా? అని ఎద్దేవా చేశారు. మహారాష్ట్రలో అదానీని గజదొంగ అన్న రేవంత్ రెడ్డి... ఇక్కడ మాత్రం ఆహ్వానిస్తున్నారని మండిపడ్డారు.

# ప్రధాని మోదీ థింకింగే సెపరేటు!

- వరుస విదేశీ పర్యటనల జోరు
- భారత చరిత్రను తెలిపేలా నేతలకు బహుమతులు
- దేశ సంస్కృతి సంప్రదాయాలు ఉట్టిపడేలా
- దేశ గౌరవం అక్కడ చిరకాలం నిలిచిపోయేలా
- తనతోపాటు దేశం నలుమూలల నుంచి ప్రత్యేకమైన బహుమతులు
- ఈ అద్భుతమైన కళాఖండాలను ప్రధానిమోదీ ఎవరెవరికి?
- నైజీరియా, బ్రెజిల్, గయనా దేశాల్లో పర్యటించిన ప్రధాని

**చెన్నూరి అన్వేషి, బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :**
ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వరుస విదేశీ పర్యటనలు చేస్తున్నారు. నైజీరియా, బ్రెజిల్, గయనా దేశాల్లో పర్యటించిన ప్రధాని మోదీ. పలు కార్యక్రమాలకు హాజరయ్యారు. అయితే ప్రధాని మోదీ ఏ విదేశీ పర్యటనకు వెళ్లినా భారతదేశ సంస్కృతి సంప్రదాయాలు ఉట్టిపడేలా ఆయా దేశాల నేతలకు బహుమతులు అందించడం ఆనవాయితీగా మారింది. ప్రధాన మంత్రి నరేంద్రమోదీ సంవత్సరాలు గా భారతదేశ విదేశీ దౌత్యాన్ని సాంస్కృతిక వైవిధ్యం శక్తివంతమైన ప్రదర్శనగా మార్చారనడంలో ఎలాంటి సందేహం అవసరం లేదు. ప్రతి అంతర్జాతీయ పర్యటనతో ప్రధానమంత్రి మోదీ భారతదేశం దౌత్యపరమైన అజెండాను మాత్రమే కాకుండా, మన దేశ సంప్రదాయాలు, భాషలు, కళలు, ఆధ్యాత్మికతను ప్రదర్శిస్తూ గొప్ప వారసత్వాన్ని కూడా తీసుకువెళుతున్నారు. అక్కడి నేతలకు మన దేశ కళా వైభవం ఉట్టి పడేలా చరిత్ర నాగరికతకు ప్రతీక నిలిచే ఖళా ఖండాలను అందిస్తున్నారు. సంస్కృతి దౌత్యం ఈ ప్రత్యేకమైన సమ్మేళనం ద్వారా భారతదేశం సాంస్కృతిక వైవిధ్యాన్ని గుర్తించడం మాత్రమే కాకుండా ప్రపంచవ్యాప్తం గా జరుపుకునేలా ప్రధాని మోదీ ఈ విధంగా ఆలోచిస్తారు. ఆచరిస్తారు. ఇలా ప్రతి విదేశీ పర్యటనతో భారతదేశం భిన్నత్వంలో ఏకత్వం నినాదాన్ని పరిచయం చేయడంతో పాటు భారత దేశ గౌరవాన్ని అక్కడ చిరకాలం నిలిచిపోయేలా చేస్తారు. నైజీరియా, బ్రెజిల్, గయానా పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ తనతోపాటు దేశం నలుమూలల నుంచి ప్రత్యేకమైన బహుమతులు తీసుకువెళ్లారు. ఈ పర్యటనలో, ప్రధానమంత్రి తనతో పాటు మహారాష్ట్ర నుంచి 8, జమ్మూ కాశ్మీర్ నుంచి 5, ఆంధ్ర ప్రదేశ్ నుంచి 3, రాజస్థాన్ నుంచి 3, జార?ండ్ నుంచి 2, కర్ణాటక, తమిళనాడు,



ఉత్తరప్రదేశ్, బీహార్, ఒడిశా, లడఖ్ నుంచి ఒక్కొక్కటి చొప్పున బహుమతులను తీసుకువెళ్లారు.

**ఈ అద్భుతమైన కళాఖండాలు ఎవరెవరికి?**
మహారాష్ట్ర నుంచి వచ్చిన బహుమతులలో సిలోఫర్ పంచామృత కలాష్ (పాట్) మహారాష్ట్రలోని కొల్హాపూర్ నుంచి నైజీరియా అధ్యక్షునికి ఇచ్చిన సాంప్రదాయ హస్తకళకు అద్భుతమైన ఉదాహరణ.
వార్లీ పెయింటింగ్స్ ప్రధానంగా మహారాష్ట్రలోని దహను, తలసరి, పాల్ఘర్ ప్రాంతాలలో ఉన్న వార్లీ తెగ నుంచి ఉద్భవించిన గిరిజన కళారూపం. ఇది బ్రెజిల్ అధ్యక్షుడికి ఇచ్చారు. ఇంకా కారికం దేశాల నాయకులకు ఇచ్చే కస్టమైజ్డ్ గిఫ్ట్ హాంపర్లోని బహుమతులలో ఇది కూడా ఒకటి. పూణే నుంచి వెండి ఒంటె తలపై ఉన్న సహజ రఫ్ అమెథిస్ట్, ఆస్ట్రేలియా ప్రధాన మంత్రికి ఇచ్చారు. చేతితో చెక్కిన సిల్వర్ చెస్ సెట్, పోర్చుగల్ ప్రధాన మంత్రికి అందించారు. ఇటలీ ప్రధానమంత్రికి అందించిన అద్భుతమైన సిల్వర్ క్యాండిల్ స్టాండ్, నెమలి,చెట్టు క్లిష్టమైన వర్ణనలను కలిగి ఉన్న చేతితో చెక్కిన సిల్వర్ ఫ్రూట్ బౌల్, కారికం సెక్రటరీ జనరల్కు అందించారు. జమ్మూ కశ్మీర్ సంస్కృతి ఉట్టిపడే ఒక జత పేపియర్ మాచే బంగారు పని కుండీల బహుమతులను యూఎస్ ప్రధాన మంత్రికి అందించారు. పేపియర్ మాచే బాక్స్లో పష్మీనా శాలువ కూడా ఉంటుంది. అలాగే కారికం దేశాల నాయకులకు అందించారు. అంతే కాకుండా హాంపర్లో గయానా ప్రథమ మహిళకు వాటితోపాటు కాశ్మీరీ కుంకుమపువ్వును అందించారు. రాజస్థాన్ కు చెందిన బహుమతులు అర్జెంటీనా అధ్యక్షుడికి ఇచ్చారు. వివరణాత్మక మెటల్ వర్క్ సాంప్రదాయ మూలాంశాల రాష్ట్ర గొప్ప వారసత్వాన్ని ప్రదర్శించే పూల పనితో కూడిన సిల్వర్ ఫోటో ఫ్రేమ్ మార్బుల్ ఇన్లే వర్క్ రాజస్థాన్లోని మక్రానా నుంచి సేకరించిన బేస్ మార్బుల్తో పియెట్రా దురా అని కూడా పిలుస్తారు, ఇది నార్వే ప్రధానమంత్రికి ఇచ్చారు. గోల్డ్ వర్క్ వుడెన్ రాజ్ సవారీ బొమ్మ గయానా ప్రధాన మంత్రికి అందించారు. ఇది మెత్తగా చెక్కబడిన చెక్కతో క్లిష్టమైన బంగారు పనిని కలిపి, సాంప్రదాయ భారతీయ హస్తకళకు అందమైన ప్రాతినిధ్యం వహిస్తుంది. ఆంధ్రప్రదేశ్ నుంచి వచ్చిన బహుమతులలో సిల్వర్ క్లచ్ పర్స్తో కూడిన సిల్వర్ క్లచ్ పర్స్, క్లిష్టమైన పూల మోటిఫ్ డిజైన్లతో చేతితో తయారు చేసిన బహుమతులను బ్రెజిల్ ప్రెసిడెంట్ జీవిత భాగస్వామి కి అందించారు. ఇంకా ఆంధ్రప్రదేశ్ లోని అరకు లోయలో పండించే అరకు కాఫీని కస్టమైజ్ చేసిన బహుమతిగా కారికం దేశాల నాయకులకు అందించారు. హజారీబాగ్ నుంచి సోహ్రాయ్ పెయింటింగ్ జంతువులు, పక్షులు, ప్రకృతి చిత్రణకు ప్రసిద్ధి చెందింది. వ్యవసాయ జీవనశైలి గిరిజన సంస్కృతిలో వన్యప్రాణుల పట్ల గౌరవాన్ని ప్రతిబింబిస్తుంది. దీనిని నైజీరియా వైస్ ప్రెసిడెంట్కు ఇచ్చారు. ఖోవర్ పెయింటింగ్ జార్ఖండ్లోని గిరిజన ప్రాంతాల నుండి ఉద్భవించిన సాంప్రదాయక కళారూపం,ఇండోనేషియా అధ్యక్షుడికి ఇచ్చారు. ఇది జార?ండ్ సాంస్కృతిక వైవిధ్యాన్ని సూచిస్తుంది. ఇతర బహుమతులలో ఉత్తరప్రదేశ్ నుంచి ఫైన్లీ ఫ్రెటెడ్ చెక్కబడిన వెండి రోజ్వుడ్ సెరిమోనియల్ ఫోటో ఫ్రేమ్ దీనిని చిలీ అధ్యక్షుడికి ఇచ్చారు. చెక్క బొమ్మ రైలు, కర్ణాటకలోని చిన్న పట్టణం చన్నపట్నా నుంచి తీసుకెళ్లిన బహుమతిని గయానా అధ్యక్షుడి చిన్న కుమారుడికి ఇచ్చారు. తమిళనాడు నుండి తంజోర్ పెయింటింగ్, ఫ్రాన్స్ అధ్యక్షుడికి ఇచ్చారు. మధుబని పెయింటింగ్, మిథిలా పెయింటింగ్ అని కూడా పిలుస్తారు. ఇది బీహార్లోని మిథిలా ప్రాంతం నుంచి ఉద్భవించిన సాంప్రదాయ కళారూపం, గయానా అధ్యక్షుడికి ఇచ్చారు. స్వచ్ఛమైన వెండితో తయారు చేయబడిన అరుదైన, అద్భుతంగా రూపొందించిన ఫిలిగ్రీ బోట్ గయానా వైస్ ప్రెసిడెంట్కి ఇచ్చిన శతాబ్దాల నాటి సిల్వర్ ఫిలిగ్రీ కళ, ఒడిశాలోని కటక్లో రూపొందించింది. సెమీ విలువైన రాళ్లతో అలంకరించబడిన లడఖీ కెటిల్, గయానా నేషనల్ అసెంబ్లీ స్పీకర్కి ఇచ్చారు.

# అదానీ ఒప్పందాలలో అవినీతి మరకలే ఎక్కువ

మొదటిపేజీ తరువాయి..
అ య్యారని, అలాగే సీఎంఇంటిలో 4 గంటలపాటు అదానీ చర్చలు జరిపారని ఆరోపించారు. రాష్ట్రానికి చెందిన విద్యుత్ సంస్థలను అదానీకి అప్పగించే ప్రయత్నం జరిగిందని, ఓల్డ్ సిటీలో ఈ మేరకు పైలట్ ప్రాజెక్ట్ అమలు చేయబోయారని కేటీఆర్ సంచలన ఆరోపణలు చేశారు. స్కిల్ వర్సిటీకి అదానీ 100 కోట్లు ఇచ్చారని ఇవన్నీకుట్రలో భాగంగానే జరిగాయని ఆరోపించారు.

# డిసెంబర్లో రైల్వే గుర్తింపు సంఘం ఎన్నికలు

- 4,5 తేదీలలో పోలింగ్.
- పోటీలో 6 గుర్తింపు యూనియన్లు
- హోరాహోరీ ప్రచారాలు
- స్వాతంత్రానికి ముందు నుంచి కార్మిక పోరాటాలు చేస్తున్న మజ్దూర్ యూనియన్
- మజ్దూర్ యూనియన్లోకి ఇతర సంఘాల నేతల వలసల జోరు.
- ఆందోళనలో ఇతర కార్మిక సంఘాలు.
- మజ్దూర్ యూనియన్ గెలుపు నల్లేరు పై నడకే.
- అన్నీ బ్రాంచుల్లో ఎర్ర జెండా ఎగరవేయడమే లక్ష్యంగా ప్రచారంలో దూసుకుపోతున్న మజ్దూర్ యూనియన్.



పీ. రవీందర్, సికిందరాబాద్ డివిజన్ జనరల్ సెక్రటరీ.



కాళేశ్వర్, తాండూరు బ్రాంచ్ సెక్రటరీ



కామ్రేడ్ శంకర్ రావు, ఎస్సీఆర్ఎంయూ- జోనల్ సెక్రటరీ

**వరంగల్బ్యూరో - నీలగిరివార్త :**
దక్షిణ మధ్య రైల్వే లో గుర్తింపు సంఘాల ఎన్నికలకు నగారా మోగింది . డిసెంబర్ 4 5 తేదీల్లో ఎన్నికలు నిర్వహించేందుకు సంసిద్ధం చేశారు. ఈ ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఆరు గుర్తింపు పొందిన రైల్వే కార్మిక సంఘాలు తమ అభ్యర్థులను రంగంలోకి దింపుతుంది. ఇదిలా ఉండగా గత ఎన్నికల్లో దండోరా మోగించిన ఏఐఆర్ఎఫ్ అనుబంధ సంస్థ సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ ప్రచారంలో దూసుకుపోతుందనే చెప్పాలి. రైల్వే కార్మికుల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించుకుంటూ ఉన్నతాధికారులకు కార్మికులకు వారధిగా ఉంటూ నిత్యం కార్మికుల హక్కుల కొరకు చేస్తున్న పోరాటాలకు ఆకర్షితులై ఇతర రైల్వే గుర్తింపు సంఘాల నాయకులు పెద్ద సంఖ్య లో సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ లోకి చేరుతున్నట్లు ఆ సంఘం నాయకులు తెలుపుతున్నారు. ముఖ్యంగా జోనల్ అధ్యక్షుడు కాల్వ శ్రీనివాస్ జనరల్ సెక్రటరీ శంకర్రావు సలహాలతో సికింద్రాబాద్ సెక్రటరీ పి రవీందర్ ప్రచారంలో దూకుడు పెంచారనే చెప్పాలి. జోన్ లోని కీలకమైన సికిందరాబాద్ డివిజన లోని కీలక బ్రాంచీలు అయిన సికిందరాబాద్, వరంగల్, కాజీపేట, డోర్నకల్ ,తాండూర్, రామగుండం, పరిగి, వికారాబాద్, లింగంపల్లి, ఆలేరు, పెద్దపల్లి, సికిందరాబాద్, ఖమ్మం, లాలగూడా బీదర్ మధిర జహీరాబాద్ ఇతర బ్రాంచ్లను కైవసం చేసుకోవడానికి ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారు. అందులో భాగంగా ఇతర సంఘాల నాయకులు డివిజన్ సెక్రెటరీ రవీందర్ సంప్రదింపుడు జరిపి ఎర్రజెండా గూటికి తీసుకురావడంలో కీలకంగా మారారు. పెద్ద సంఖ్యలో ఇతర సంఘాల నాయకులు సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ లోకి తరలివస్తుండటంతో ఈ గుర్తింపు సంఘం ఎన్నికల్లో సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ విజయం నల్లేరు మీద నడకే అన్నట్లు కనిపిస్తుంది. సంఘ్ నాయకులు కూడా విజయం కోసం తీవ్రంగా శ్రమిస్తున్నప్పటికీ ఆ యూనియన్ కు సంబంధించిన కీలక నాయకులు గత కొంతకాలంగా మజ్దూర్ యూనియన్ లోకి చేరుతుండడంతో వారిలో ఆందోళనలు మొదలయ్యాయి. ఎలాగైన గెలవాలని కృతనిశ్చయంతో కార్మికుల వద్దకు వస్తున్నప్పటికీ ప్రచారంలో సంఘ్ నాయకులు కార్మికుల ఆధరాభిమానాలు రాబట్టుకోవడంలో వెనుకబడి ఉన్నారనే ప్రచారం కార్మిక వర్గాల్లో జోరుగా సాగుతుంది. ఇతర గుర్తింపు సంఘాలైన డీఎంఆర్కె, ఆర్ఎంయు, ఏఐఆర్టియులు తమ మనగడ కొరకు తీవ్రంగా కృషి చేస్తున్నాయి. కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంస్థ అయిన సంఘ నాయకులు విపరీతంగా చేస్తున్నారు. దేశంలోని అన్ని జోన్లలో బలంగా ఉన్న ఏఐఆర్ఎఫ్ అనుబంధ సంస్థ అయిన సౌత్ సెంట్రల్ రైల్వే స్వాతంత్రానికి ముందు ఉంచి కార్మికుల హక్కుల కొరకు పోరాడుతుంది. ఎస్ సి ఆర్ ఎం యు పోరాటాలకు ఆకర్షితులై రైల్వేలో పని చేస్తున్న కార్మికులతో పాటు ఇటీవలే ఉద్యోగాలు పొందిన కార్మికులు తమ మద్దతును ఎర్రజెండాకే తెలుపుతున్నట్టు రైల్వే కార్మిక సంఘాల సమాచారం.

**ఓపీఎస్ సాధించేవరకు పోరాటం ఆగదు :**
**సికింద్రాబాద్ రైల్వే జోన్ ప్రెసిడెంట్ కాల్వ శ్రీనివాస్.**
రైల్వే కార్మికులకు తీసుకువచ్చిన నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని వచ్చేవరకు ఎర్రజెండా పోరాటాలు ఆపేది లేదు. 8వ పే కమిషన్ కరెక్ట్ ఫిట్మెంట్ సెక్టార్ తో సాధించుకుందాం. రైల్వేలను ప్రైవేటుకరించకుండా అడ్డుకుంటాం. పెరుగుతున్న మార్కెట్ ధరలకు అనుగుణంగా అన్ని డిపార్ట్మెంట్ల కార్మికులకు పే స్కేల్ ను పెంచేలా చర్యలు తీసుకువచ్చేందుకు పోరాడుదాం.

**రైల్వే కార్మికుల హక్కులు సాధించే వరకు నిద్రపోము.**
సికింద్రాబాద్ డివిజన్ సెక్రెటరీ పి.రవీందర్ మాట్లాడుతూ రైల్వే కార్మికుల కొరకు శతాబ్దానికి పైగా ఎర్రజెండా పోరాటాలు చేస్తుంది. ఏ రాజకీయ పార్టీలతో సంబంధం లేకుండా కార్మికుల కష్టాల్లో అండగా నిలబడుతున్నాము. ఆపద కాలంలో యూనియన్ కార్మికుల కుటుంబాలను ఆదుకుంటు న్నాము. వారికి చెందాల్సిన పరిహారాలను వెంటనే అందించి కుటుంబాలకు అండగా నిలుచుంటున్నాము. సౌత్ సెంట్రల్ మజ్దూర్ యూనియన్ ను ఆదరించి ఈ ఎన్నికల్లో అఖండ విజయాన్ని అండిగించాలని రైల్వే కార్మిక వర్గాలను కోరుచున్నాను.

**కార్మికులకు అండగా ఎర్రజెండా**
కాలేశ్వర్ (తాండూర్ బ్రాంచ్ సెక్రెటరీ మాట్లాడుతూ మజ్దూర్ యూనియన్ పోరాటాలతో పలు విజయాలు సాధించి రైల్వే కార్మికుల వెంట నిలుచుంది ఎర్రజెండా కార్మికులకు అండగా నిలబడే ఉంటుందని భరోసా రైల్వే కార్మికుల గుండెల్లో దశాబ్దాలుగా నాటక పోయింది. గతంలో కార్మికుల కొరకు పోరాడి ఎన్నో విజయాలు సాధించిన సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ ప్రస్తుతం ముందున్న లక్ష్యాలను ఏర్పాటు చేసుకొని పోరాటాన్ని ఉధృతం చేస్తుంది. అందుకు రైల్వేకార్మికుల మద్దతు కూడగట్టుకుంటుంది..

**కార్మికుల హక్కులకై పోరాటాలు ఆగవు.**
కామ్రేడ్ శంకర్ రావు మాట్లాడుతూ సౌత్ సెంట్రల్ రైల్వేజోన్ జనరల్ సెక్రెటరీ. కార్మికులపై ఒత్తిడి తగ్గించేందుకు పోరా పోరాడుదాం .రైల్వే లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేసి తద్వారా కార్మికులపై పడుతున్న అధిక పని భారాన్ని తగ్గించాలి. కార్మికుల పోస్టులో సరెండర్ కాకుండా కాపాడుకుందాం. ట్రాక్ మెయింటైనర్స్ అందరికీ 8 గంటల పని విధానాన్ని ఏర్పాటు చేయాలి. కార్మికుల కొరకు ఎల్డీసీఈ జిడిసిఈల కోటాను పెంచి విధిగా నియామక ప్రక్రియ చేపట్టాలి. కార్మికుల తల్లిదండ్రులందరికీ మెడికల్ ఫెసిలిటీస్ కల్పించ టంతో పాటు ప్రివిలేజ్ పాసులు ఇవ్వాలి. లోకో పైలట్లు, ఎస్అండ్టీ, టిఆర్డీ, పాయింట్స్ మెన్,ఇంజ నీరింగ్ ,ఆర్టిజెన్సులకు సేఫ్టీ రిస్క్ హార్డ్షిప్ అలవెన్స్ పెంచాలి. ప్రతి ఉద్యోగికి రావాల్సిన నాలుగు గ్యారెంటీ ప్రమోషన్ కొరకు పోరాడుదాం.

Printec, Published and Owned by GUNTOJU VISHNUMURTHY, Printed at V.M PRINTERS Plot.no.108, shivashakar colony, kuntloor (vill) Abdullapurmet(md) Dist. Rangareddy Telangana, Published at V.M PUBLCATIONS Plot.no.108 shivashakar colony, kuntloor (vill) Abdullapurmet(md), Dist.Rangareddy, Telangana state pin : 501505. Editor : GUNTOJU VISHNUMURTHY, RNI NO. APTEL/31957/2009, cell no.9676549223

# రాజన్న ఆలయ ఉద్యోగులకు పదోన్నతులు కల్పించిన ఆలయ ఈఓ కె వినోద్ రెడ్డి



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

ప్రముఖ పుణ్యక్షేత్రమైన వేములవాడ రాజన్న ఆలయంలో రికార్డు అసిస్టెంట్ లు గా పనిచేయున్న పోతారం శ్రీనివాస్ వై శివకుమార్ నీలి సుశీల్ కుమార్ తాళ్లపల్లి అజయ్ కుమార్ లకు ఖాళీగా అయిన జూనియర్ అసిస్టెంట్ పోస్టులలో పదోన్నతి కల్పించుచు ఉత్తర్వులు అందజేశారు ఈ కార్యక్రమంలో ఏఈఓ శ్రవణ్ పర్యవేక్షకురాలు పూజిత సీనియర్ అసిస్టెంట్ పురాణం వంశీ మోహన్ లు ఉన్నారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ



కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

కామారెడ్డి నియోజకవర్గం పట్టణము లోని విద్యానగర్ కు చెందిన ప్రియ శైలేష్ కి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి 60 వేలు 56 వేలు రెండు చెక్కులు వారికి పంపిణీ చేసిన ప్రభుత్వ సలహాదారులు మాజీ మంత్రి షబ్బీర్ అలీ. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్ రావ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పండ్ల రాజు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోనె శ్రీనివాస్, కౌన్సిలర్ అన్వర్ అహిమద్, గడ్డం చంద్రశేఖర్ రెడ్డి,జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు అధ్యక్షులు పంపరి లక్ష్మన్ పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన రుచికరమైన భోజనం అందించాలి

**అదనపు కలెక్టర్ వి.విక్టర్**



కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

విద్యార్థులకు నాణ్యమైన రుచికరమైన భోజనం అందించాలని అదనపు కలెక్టర్ వి.విక్టర్ అన్నారు. శుక్రవారం తాడ్వాయి జిల్లా పరిషత్ హైస్కూల్ ను ఆయన సందర్శించారు. మధ్యాహ్నం భోజన పథకం క్రింద విద్యార్థులకు అందించే భోజనం శుభ్రంగా, నాణ్యతగా, రుచికరమైన భోజనం పెట్టాలని అన్నారు. బియ్యం, పప్పులు, కూరగాయలు ఒకటికి రెండు సార్లు కడగాలని తెలిపారు. వంట వండే సమయంలో ఏమైనా అందులో పడకుండా ఎప్పటికప్పుడు మూతలు పెట్టాలని, వంట తయారు చేసే సమయంలో జాగ్రత్తలు పాటించాలని వంటలు తయారు చేసే కుక్ లకు తెలిపారు. చేతులను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకొని తయారుచేసే వంటకాలలో ఎలాంటి సమస్యలు రాకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. విద్యార్థులకు భోజనం అందించే సమయానికి ముందు వార్డెన్ ఆ వంటకాన్ని రుచి చూడాలని తెలిపారు. ఆయన వెంట హెడ్ మాస్టర్ శ్రీనివాస్ ఉన్నారు.

# వేములవాడ నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వైస్ చైర్మన్ ఎన్నిక

**నిజామాబాద్ రుద్రంగి మార్కెట్ కమిటీల నూతన పాలకవర్గాలు ఎన్నిక**





నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల వేములవాడ నియోజకవర్గం పరిధిలోని వేములవాడ కొనరపేట మండలం నిజామాబాద్ రుద్రంగి నూతన్ పాలకవర్గాలు ఉత్తర్వులు జారీ చేశారు వేములవాడ మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు వైస్ చైర్మన్ కనికరపు రాకేష్ ఎన్నికకోనరావుపేట మండలం నిజామాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ గా కచ్చుకయాల ఎల్లయ్య వైస్ చైర్మన్ గా తాళ్లపల్లి ప్రభాకర్ నియామకం.రుద్రంగి మార్కెట్ కమిటీ చైర్మన్ చెలుకల తిరుపతి వైస్ చైర్మన్ బొజ్జ మల్లేశం తో పాటు కార్యవర్గ సభ్యులను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వము నూతనంగా ఎన్నుకున్న చైర్మన్ లు వైస్ చైర్మన్లు పాలకవర్గం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

# భారత రాజ్యాంగ పరిరక్షణ యాత్ర కరపత్ర ఆవిష్కరణ



భీమదేవరపల్లి నీలగిరి వార్త న్యూస్ :

హనుమకొండ జిల్లా కొత్తకొండ గ్రామంలో శుక్రవారం రోజున భారత రాజ్యాంగ పరిరక్షణ యాత్ర కరపత్రిక ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చిన తెలంగాణ అంబేడ్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్ మాట్లాడుతూ నవంబర్ 26న భారత రాజ్యాంగం దినోత్సవం పురస్కరించుకొని భారత రాజ్యాంగం ఆమోదం పొంది 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా హుస్నాబాద్ నియోజకవర్గంలో తెలంగాణ అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో ఈ నెల నవంబర్ 26 మంగళవారం రోజున భారత రాజ్యాంగ పరిరక్షణ యాత్ర కార్లతో యాత్ర ఉంటుందని ఇట్టి యాత్ర ఎల్కతుర్తి మండలం నుంచి మొదలుకొని భీమదేవరపల్లి , అక్కన్నపేట, కోహెడ, చిగురుమామిడి, సైదాపూర్ మీదుగా హుస్నాబాద్ చేరుకొని అంబేడ్కర్ చౌరస్తాలో ముగింపు సభ ఉంటుందని మాట్లాడుతూ భారత రాజ్యాంగం అన్ని వర్గాల ప్రజల కోసం అనుగుణంగా ఉన్నప్పటికీ ఈ మధ్య కొందరు మనువాదులు, బూర్జువ నాయకులు రాజ్యాంగంను మారుస్తామని బహిరంగం ప్రకటనలు చేస్తున్నారు. రాజ్యాంగబద్ధమైన పదవుల్లో ఉండి రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తే వారిపై క్రిమినల్ కేసులు పెట్టాలని మరియు కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు అంబేడ్కర్ విగ్రహాల చుట్టూ సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, అంబేడ్కర్ పేరు మీదుగా విజ్ఞాన కేంద్రాలు చేయాలని తెలంగాణ అంబేడ్కర్ సంఘ పక్షాన డిమాండ్ చేస్తున్నాం .భారత రాజ్యాంగాన్ని రాసిన డాక్టర్ బి.ఆర్ అంబేడ్కర్ పుట్టినరోజును ప్రపంచ జ్ఞాన దినోత్సవం ప్రకటించారు అంతటి మహామేధావుని ప్రపంచ దేశాలు కొనియాడుతున్నారు ఆ మహానీయుడి ఆశయాల కోసం అనునిత్యం కొనసాగిస్తూ గ్రామాల్లో, మండలాల్లో, జిల్లాల్లో తెలంగాణ అంబేద్కర్ సంఘం తరపున కమిటీలు వేస్తూ ప్రజలను చైతన్య పరిచేవిధంగా కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమములో రాష్ట్ర కార్యదర్శిలు తొందురి ఎల్లన్న బహుజన్ , కండె సుధాకర్, సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి మ్యాక రమేష్, చెప్యాల ప్రభాకర్, మాడిశెట్టి కుమారస్వామి, పిడిశెట్టి కనకయ్య, ఉప్పుల కుమారస్వామి, గుగులోతు లక్ష్మణ్ నాయక్, చిట్యాల ప్రభాకర్, చిట్యాల కిరణ్, ఎర్ర కార్తీక్, మాదుగుల సంపత్, గంగారపు రాజయ్య, బుర్ర రంజిత్, అల్లి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు. ఈశ్వర్, ఎండి షాబీర్, ఉకిరే రాజేశ్వరరావు ,మాజీ సర్పంచ్ వంగ సురేష్ ,తదితరులు పాల్గొనడం జరిగింది.

ఈ కార్యక్రమంలో భీమదేవరపల్లి మండల అధ్యక్షులు చిట్టెంపల్లి ఐలయ్య చెక్కులు పంచుతూ గత ప్రభుత్వంలో ఉన్నప్పుడు ప్రభుత్వం ఆఫీసు చుట్టూ ప్రజలు తిరిగేవారు. కానీ ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినప్పటి నుండి ప్రజల వద్దకే పాలన అన్నట్టు ఈరోజు ప్రభుత్వం తరఫున అర్హత కలిగిన లబ్ధిదారులు ఎవరైనా ఉన్నా ప్రభుత్వ అధికారి లబ్ధిదారుల వద్దకే వచ్చి సమస్య పరిష్కరించడం జరుగుతుందని తెలియజేసినాడు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు మంత్రి పొన్నం ప్రభాకర్ గారు ప్రజలకు ఏ విధమైన సమస్యలు ఉంటే సులువుగా పరిష్కరించబడుతుందో ఒక ప్రణాళిక ప్రకారంగా నెరవేర్చడం జరు గుతుందని తెలియజేసినాడు. మరియు మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రజలకు ఏ విధమైన సమస్యలు ఉంటే సులువుగా పరిష్కరించబడుతుందో ఒక ప్రణాళిక ప్రకారంగా నెరవేర్చడంజరుగుతుందని తెలియజేసినాడు.

# కామారెడ్డిలోని 41వ వార్డులో అభివృద్ధి పనులు





కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

41వ వార్డ్ లో అభివృద్ధి పనులలో భాగంగా సీసీ రోడ్ పనులను 41వ వార్డ్ కౌన్సిలర్ కాళ్ళ రాజమణి గణేష్ అధ్వర్యంలో ప్రభుత్వ సలహాదారులు మొహమ్మద్ అలీ షబ్బీర్ సహకారంతో మరియు మున్సిపల్ చైర్మన్ చోరువతో ఎస్ డి ఎఫ్ నిధులతో 10 లక్షలు రూ.లు మంజూరు చేయడం జరిగింది. అందులో భాగంగా పంచముఖి హనుమాన్ కాలనీ కరీం పాల కేంద్రం గల్లీ లో 10 లక్షల రూపాయిలతో సి సి రోడ్ పనులను ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వార్డ్ కౌన్సిలర్ కాళ్ళ రాజమణి గణేష్ మరియు షాదుల,కిషన్, దేవందర్,శ్రీశైలం,గంగయ్య, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# సౌత్ క్యాంపస్‌లో ఆర్ఎస్ఎస్ ప్రచారక్ పాల్గొనడం వ్యతిరేకించిన విద్యార్థి సంఘాలు

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:




తెలంగాణ యూనివర్సిటీ సౌత్ క్యాంపస్‌లో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ప్రముఖులతో సమావేశం నిర్వహించడం పట్ల విద్యార్థి సంఘాల ఆందోళన.

ఎన్ ఎస్ యు ఐ, బి వి ఎం ఎస్ ఎఫ్ ఐ విద్యార్థి సంఘాలు డిమాండ్. 20న జరిగిన సభలో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ సమావేశం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది, చాలా మంది విద్యార్థులు మరియు అధ్యాపకులు విద్యారంగాన్ని కాషాయీకరణ చేసే ప్రయత్నంగా విద్యార్థి సంఘాల ఆరోపణ.

యూనివర్శిటీ వెలుపలి నుంచి కొంతమంది ఆర్ ఎస్ఎస్ కార్యకర్తలు కూడా ఈ సమావేశానికి హాజరైనట్లు సమాచారం. పట్లా మండిపడ్డ విద్యార్థి సంఘాలు. ఈ ఘటన ఖండించదగినది. ఇది ఒక విశ్వవిద్యాలయం అధికారులు విద్యా కార్యకలాపాలకు మాత్రమే అనుమతించాలి అలాంటిది అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ లలిత అధ్యక్షతన ఆర్ఎస్ఎస్ ఇందూరు విభాగ ప్రచారక్ నర్రా వెంకట శివ కుమార్, జి.వాల్లకాటి సాయినాథ్ లను ముఖ్య అతిథులుగా ఆహ్వానించి ప్రసంగాలు చేయించి విద్యార్థుల్లో అలజడి రేపిఅల్లర్లు జరిగే అవకాశం కల్పించారు. విభిన్న సైద్ధాంతిక నేపథ్యాలతో విభిన్న విద్యార్థులు మరియు అధ్యాపకులు ఉన్నారు. రేపటినుండి అన్ని సంఘాలు తమ తమ వర్గాల ఇతర కార్యక్రమాలను నిర్వహించే అవకాశం ఉందన్నారు. ఇలాంటి సమావేశాలు పునరావృతం కాకుండా డాక్టర్ లలిత ని విధుల నుంచి తొలగించాలన్నారు. విశ్వవిద్యాలయాల్లో ఇలాంటి సభలు జరగకుండా అడ్డుకుంటాం. ఈ కార్యక్రమంలో భారతీయ విద్యార్థి మోర్చ బివిఎం రాష్ట్ర కార్యదర్శి వియం విఠల్, ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు ఐరేని సందీప్ కుమార్, ఎస్ ఎఫ్ ఐ జిల్లా అధ్యక్షులు ముదాం అరుణ్ కుమార్, బివిఎం జిల్లా ప్రధాన కార్యదర్శి యశ్వంత్, పెరుమాండ్ల బుల్లెయ్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## హరిజన వాడ, కొత్త బస్టాండ్ కాలనీలో పరిశీలించిన మున్సిపల్ చైర్ పర్సన్







కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

కామారెడ్డి పట్టణంలోని 04, 37వ, వార్డులో డ్రైనేజ్ మంచినీటి సమస్య ఉంది అని కౌన్సిలర్ చైర్ పర్సన్ దృష్టికి తీసుకురావడం వల్ల వెంటనే స్పందించి మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ వార్డ్ లో ఉన్నటువంటి సమస్యలు తెలుసుకుని వెంటనే స్పందించి మున్సిపల్ సిబ్బందితో దగ్గరుండి డ్రైనేజ్ క్లీన్ చేయించారు. అనంతరం చైర్ పర్సన్ మాట్లాడుతూ... చెట్లు నాటడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, పర్యావరణాన్ని కాపాడిన వారిమౌతామన్నారు. సీజనల్ వ్యాధులు వ్యాపిస్తుందున ప్రతి ఒక్కరు ఇంటి చుట్టు పక్కల పరిశుభ్రతను పాటించాలని పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఇంచార్జ్ కమిషనర్ వేణు, వార్డ్ కౌన్సిలర్ పాత శివ కృష్ణమూర్తి, పిడుగు మమతా సాయిబాబా, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర కుటుంబ సర్వే పక్కాగా ఎంట్రీ చేయాలి

**జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్**





కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

సమగ్ర కుటుంబ సర్వే పక్కాగా ఎంట్రీ చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. గురువారం సదాశివనగర్ మండల ప్రజా పరిషత్ కార్యాలయం ను సందర్శించారు. అక్కడ సమగ్ర కుటుంబ సర్వే డాటా ఎంట్రీ తీరును పరిశీలించారు. ప్రతీ వ్యక్తి, ప్రతీ అంశం కు సంబంధించిన సేకరించిన వివరాలు పక్కాగా డాటా ఎంట్రీ చేయాలని అన్నారు. ఎలాంటి తప్పులు లేకుండా ఒకటికి, రెండు సార్లు పరిశీలించి నమోదు చేయాలని ఆపరేటర్లకు తెలిపారు. డాటా ఎంట్రీ లను సంబంధిత అధికారులు పరిశీలించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ సంతోష్ కుమార్, జడ్పీ సీఈవో చందర్, జిల్లా పంచాయతీ అధికారి, మండల ప్రత్యేక అధికారి శ్రీనివాస్ రెడ్డి, పాల్గొన్నారు.

# పెళ్లి పుస్తె మెట్టల వితరణ చేసిన గురువేందర్ రెడ్డి



కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:


కామారెడ్డి జిల్లా కేంద్రంలోని గురు ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ అధినేత కేసిరెడ్డి గురువేందర్ రెడ్డి పట్టణంలోని చలిమెల లక్ష్మి అశోక్ కుమార్ కుమార్తె అయిన నవ్య వివాహమునకు అవసరమైన పుస్తే మెట్టలను ఉచితంగా వితరణ చేశారు. ఈ సందర్భంగా గురువేందర్ రెడ్డి మాట్లాడుతూ ఒక నిరుపేద జంటకు ఉచితంగా వస్తే మెట్టెలను ఇవ్వడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రోటరీ జనరల్ సెక్రెటరీ సత్యనారాయణ, సర్పం హరి పాల్గొన్నారు.

# బీడీ కార్మిక సంఘం ఏఐటీయూసీ 2వ మహాసభ నంబర్ 24న కరపత్రం ఆవిష్కరణ



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ బీడీ మాహసభ కరపత్రం ఆవిష్కరించు కోవడం జరిగింది అని తెలిపారు ఈనెల 24న జరిగే మహాసభకు కార్మికులు ప్రజలు తరలి రావాలని అంబేద్కర్ విగ్రహం నుండి కార్మిక భవన్ కార్యాలయం వరకు ర్యాలీ ఉంటదని తెలిపారు ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు అజ్జ వేణు ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి రాములు బీడీ సంఘం జిల్లా నాయకురాలు కెవి అనసూర్య ధర్ర గంగవ్వ ఎస్.కె రేష్మ శోభ్యా సామేనా రాధిక సుల్తానా వైఎస్ఆర్ సుల్తానా ఆపియా తదితరులు పాల్గొన్నారు.



# దోమకొండ కేజీబీవీ విద్యార్థుల నిరసన ఆందోళన

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:



దోమకొండ కేజీబీవీ విద్యార్థుల నిరసన ఆందోళన కొత్తగా బీబీపేట నుంచి వచ్చిన స్పెషల్ ఆఫీసర్ మంగమ్మ మరో ముగ్గురు సిబ్బంది దోమకొండ కేజీబీవీలో వద్దని వాళ్లను పంపించాలని విద్యార్థినిలు పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు. కొత్తగా వచ్చిన వాళ్లను పంపించే వరకు ఆహారం తీసుకోమని ఎంఈఓ విజయకుమార్ కు నిరసన వ్యక్తం చేశారు. డిఇఓ ఇతర జిల్లా అధికారులతో మాట్లాడి కొత్తగా బిబిపేట నుంచి వచ్చిన ఎస్ఓ ముగ్గురు సిబ్బందిని వచ్చిన వారిని పంపిస్తానని ఎంఈఓ హామీ ఇచ్చిన విద్యార్థినులు నిరసన కొనసాగిస్తున్నారు.

# మాలల సింహ గర్జనను విజయవంతం చేయండి

**- చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి**




మల్కాజిగిరి నీలగిరి వార్త ప్రతినిధి

హైదరాబాద్ లోని పెరేడ్ గ్రౌండ్ లో డిసెంబర్ 1న జరిగే మాలల సింహ గర్జనను విజయవంతం చేయాలని చెన్నూరు నియోజకవర్గ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి కోరారు. మల్కాజిగిరి నియోజకవర్గ పరిధిలోని నేరేడుమెట్లు లోగాల డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ భవన్ లో నిర్వహించిన మాలల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి ముఖ్యతిథిగా మల మహానాడు రాష్ట్ర నాయకులు, చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ వెంకట్ స్వామి, వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు సంయుక్తంగా అజరై ముందు సభకు సంబంధించిన వాల్ పోస్టర్ను శుక్రవారం విడుదల చేశారు. మాలల ఆత్మగౌరవం, హక్కుల కోసం లక్షలాది మందితో సభను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. అధిక సంఖ్యలో మాలలు సభకు తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రావుల అంజయ్య, గంగాధరి కృష్ణ, ఏ లక్ష్మీపతి, ఉపేందర్,సతీష్, జంగిలి శివకుమార్, ఎస్ లక్ష్మణ్ రావు, జిఎం రమేష్, ఏ ఎస్ హరి చరణ్, సానది శంకర్, బి.మనోజ్, ఎలిమెల ప్రశాంత్, ఎమ్మార్ సుధాకర్, కృష్ణమూర్తి, సుధాకర్, గడ్డం వినోద్,కె నరేష్. మరియు మాల సంఘ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మందమర్రిలో ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు



నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి అనిల్ భగత్ :

మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణంలోని పురోహితులు నరసింహచారి నివాసాన్ని శుక్రవారం మంచిర్యాల నియోజకవర్గ శ్యాసనసభ్యులు ప్రేమ్ సాగర్ రావు, రాష్ట్ర గిరిజన కార్పోరేషన్ చైర్మన్ కోట్నాక తిరుపతిలు సందర్శించారు. శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయ అర్చకులు నరసింహచారి సోదరుడు అయిన నవీన్ కుమార్ చారి, లక్ష్మి ప్రసన్నల వివాహం ఇటీవల జరిగిన నేపథ్యంలో నూతన వధూవరులను ప్రేమ్ సాగర్ రావు, కోట్నాక తిరుపతిలు దీవెనలు అందించి ఆశీర్వదించారు. అనంతరం ప్రముఖ పురోహితులు అనంతా చార్యులు ప్రేమ్ సాగర్ రావు, కోట్నాక తిరుపతిలను శల్వాలతో ఘనంగా సన్మానించారు. ఎమ్మెల్యే వేంట నూకల రమేష్ తదితరులు ఉన్నారు.

# కాంగ్రెస్ నేత సుభాష్‌రెడ్డికి నోటీసులు

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:



ఎల్లారెడ్డి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకుడు వడ్డేపల్లి సుభాష్ రెడ్డికి కాంగ్రెస్ హైకమాండ్ షాకిచ్చింది. ఆయనకు పార్టీ క్రమశిక్షణ సంఘం ఛైర్మన్ చిన్నారెడ్డి టీపీసీసీ ఆదేశాల మేరకు షోకాజ్ నోటీసు జారీఆ చేశారు. ప్రభుత్వానికి, ప్రభుత్వ పథకాలకు, పార్టీకి వ్యతిరేకంగా పని చేస్తున్నట్లు నోటీసులో పేర్కొన్నారు. ఎమ్మెల్యేపై తప్పుడు ఆరోపణలు చేస్తూ ప్రోటోకాల్ పాటించకుండా గ్రూప్ రాజకీయాలకు తెరలేపడంతో పాటు ఆరు గ్యారంటీలపై తప్పుడు ప్రచారం చేస్తున్నందుకు నోటీసు జారీ చేసినట్లు పేర్కొన్నారు. అలాగే మహారాష్ట్ర ఎన్నికల్లో అక్కడి క్యాడర్ మనోభావాలు దెబ్బతినేలా సుభాష్ రెడ్డి వ్యవహరించారన్నారు. వారం రోజుల్లో సమాధానం చెప్పాలని నోటీసుల్లో పేర్కొన్నారు.

# అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయండి

**బల్దియా కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే.**

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని బల్దియా కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.శుక్రవారం బల్దియా ప్రధాన కార్యాలయం లో ఇంజనీరింగ్ అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశం లో పట్టణ ప్రగతి, ముఖ్య మంత్రి హామీ నిధులు (సిఎంఎ), జీ ఓ.65 జనరల్ ఫండ్ తదితర పథకాల క్రింద కొనసాగుతున్న అభివృద్ధి పనుల పురోగతిని కమిషనర్ సమీక్షించి సమర్థవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు.ఈ సందర్భం గా కమిషనర్ మాట్లాడుతూ ఆయా అభివృద్ధి పనులకు సంబంధించిన నిధులను రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల మంజూరు చేయడం జరిగిన నేపథ్యం లో బల్దియా వ్యాప్తం గా 66 డివిజన్ లలో కొనసాగుతున్న వివిధ అభివృద్ధి పనుల పురోగతిని అడిగి తెలుసుకొని అట్టి పనులలో వేగం పెంచి పూర్తి చేయాలని ఆదేశించడం తో పాటు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ (యు డి జీ)పనులను 3 నెలల్లో పూర్తి చేసేలా ప్రణాళిక లు రచించి నిర్దిష్ట గడువులోగా పూర్తి చేసేలా చూడాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ ఈ ప్రవీణ్ చంద్ర ఈ ఈ లు శ్రీనివాస్ సంతోష్ బాబు డి ఈ శ్యాంమోహన్ ఏఈ సౌజన్య తదితరులు పాల్గొన్నారు.



# అయ్యప్ప స్వామి భక్తులకు అన్న ప్రసాదం అందించిన బేరి రామచందర్ యాదవ్



శేరిలింగంపల్లి నీలగిరి వార్త

బిసి ఐక్యవేదిక తెలంగాణ 1 రాష్ట్ర అధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్ , భేరి శ్రీనివాస్ యాదవ్ గురుస్వామి నేతృత్వంలో అయ్యప్ప స్వాములకు అన్న ప్రసాదం అందించడం జరిగింది. ఈ పూజ కార్యక్రమంలో కన్నె స్వామి శ్రీశైలం, యాదగిరి గురుస్వామి, విక్రమ్ కత్తి స్వామి, సంతోష్ గురు స్వామి, శివ గురు స్వామి, సాయి కత్తి స్వామి పాల్గొన్నారు. ఈ సందర్భంగా బేరి రామచందర్ యాదవ్ మాట్లాడుతూ అయ్యప్ప స్వామి భక్తులు 41 రోజులు మండల పూజా భక్తిశ్రద్ధలతో పూజించి అయ్యప్ప స్వామి శబరిమలకు కాలినడకన ఎంతో మంది భక్తులు స్వామిని దర్శించుకోవడానికి వెళ్తారు అని అన్నారు. అయ్యప్ప స్వామి భక్తులందరి పైన ఆ స్వామి కరుణాకటాక్షాలు ఉండాలని అందరూ ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఆనందంగా జీవించాలని అయ్యప్ప స్వామిని వేడుకున్నారు. స్వామియే శరణమయ్యప్ప అంటూ అయ్యప్పని వేడుకున్నారు ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో ఉండాలి అని అన్నారు. సర్వేజనా సుఖినోభవంతు.ఈ కార్యక్రమంలో బేరి కుటుంబ సభ్యులు బేరిచంద్రశేఖర్ యాదవ్, భేరి వేదాన్ష్ యాదవ్,భేరి సాయి కిరణ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ కవితను కలిసిన రవీందర్ యాదవ్

**రవీందర్ యాదవ్ ను ప్రత్యేకంగా అభినందించిన ఎమ్మెల్సీ కవిత**

**పార్టీ కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొంటున్నారని కితాబు**

**ప్రజా సమస్యలపై పోరాడాలని రవీందర్ యాదవ్ కు సూచన**

శేరిలింగంపల్లి నీలగిరి వార్త



భారాస ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను ఆ పార్టీ సీనియర్ నేత రవీందర్ యాదవ్ భేటీ అయ్యారు. శుక్రవారం ఆమె నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి కొద్ది సేపు ముచ్చటించారు. ఈ సందర్భంగా రవీందర్ యాదవ్ ను ఎమ్మెల్సీ కవిత అభినందించారు. కేంద్రంపై పోరాడిన సమయంలోను, అరెస్ట్, రిలీజ్ అయిన ఘటనల్లోనూ ముందుండి పార్టీ కోసం పని చేసినందుకు ప్రత్యేకంగా అభినందించారు. ఎమ్మెల్సీ కవితను కేంద్రం కుట్రపూరితంగా ఇబ్బందులకు గురి చేసిందని ఈ సందర్భంగా రవీందర్ యాదవ్ అన్నారు. చివరికి న్యాయం గెలిచిందని తెలిపారు. ఎమ్మెల్సీ కవిత ధైర్య శాలి అని, కేంద్రం ఎన్ని ఇబ్బందులు పెట్టినా వెనక్కి తగ్గకుండా తెలంగాణ పౌరుషాన్ని చూపించిందని కొనియాడారు. త్వరలోనే భారాస మళ్లీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. రానున్న రోజుల్లో గులాబీ పోరాటాలు ఉదృతంగా సాగనున్నట్లుగా వెల్లడించారు. ప్రజలు కేసీఆర్ పాలనకు, సీఎం రేవంత్ విధానాన్ని పోల్చి చూసుకుంటున్నారని, తిరుగుబాటు మొదలైందని చెప్పారు. హామీలు ఎగ్గొట్టిన రేవంత్ ను ప్రజలే గద్దె దించే రోజులు దగ్గర్లోనే ఉన్నాయని స్పష్టం చేశారు. తెలంగాణ ప్రజల పక్షాన భారాస నిత్యం పోరాటం చేస్తుందన్నారు. ప్రతి ఒక్కరికి న్యాయం జరిగే వరకు అండగా నిలబడుతామనిరవీందర్‌యాదవ్ అన్నారు.

# ఎన్టీఆర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను శిక్షించాలి

**సామాజిక ఉద్యమకారులు డాక్టర్ వేమూరి సత్యనారాయణ**

మునగాల ప్రతినిధి నీలగిరివార్త: నవంబర్ 22



సూర్యాపేట జిల్లా చిలుకూరు మండల పరిధిలోని రామాపురం ( కట్టకొమ్ముగూడెం ) గ్రామంలో ఏర్పాటు చేసిన. స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహాన్ని ధ్వంసం చేయడం దురదృష్టకరమని.ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడటం అత్యంత బాధాకరమని మునగాల మండల పరిధిలోని నరసింహాపురం గ్రామానికి చెందిన సామాజిక ఉద్యమకారులు డాక్టర్ వేమూరి సత్యనారాయణ అన్నారు.ఈ సందర్భంగా వేమూరి సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు,తదుపరి మాట్లాడుతూ,పార్టీని స్థాపించి తొమ్మిది నెలల్లోనే అధికారాన్ని చేపట్టి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగాపనిచేసి,ఎన్నో సంక్షేమపథకాలను ప్రవేశపెట్టి బడుగు బలహీన వర్గాలకు ఆశాజ్యోతి గా పేరు గాంచి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాలకు. ముఖ్యంగా యువతకు రాజకీయ అవకాశాలు కల్పించిన అనితర సాధ్యులని సినీ రంగంలో ఎన్నో సాంఘిక పౌరాణిక జానపద చిత్రాలలో నటించిన కళామతల్లి ముద్దుబిడ్డ రాముడిగా శ్రీకృష్ణుడిగా ఏ పాత్రలోనైనా. ఒదిగిపోయే కళామతల్లి ముద్దుబిడ్డ.తరాలు మారిన తరగని అభిమా నాన్ని చూరగొంటున్న.గొప్పనటుడుగా రాజకీయవేత్తగా పేరు ప్రఖ్యాతులుగాంచిన గొప్ప నేతని. యుగ పురు షుడిగా ఆరాదింప బడుతున్న గొప్ప వ్యక్తి అని తెలుగుజాతి కీర్తిని ఔన్నత్యాన్ని తెలుగువారి ఆత్మ గౌరవాన్ని దేశం నలుమూలల వ్యాపింపజేసి తెలుగు వారికంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చిన.విశ్వవిఖ్యాత నటసార్వభౌమ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రివర్యులు స్వర్గీయ శ్రీ నందమూరి తారకరామారావు గారి విగ్రహాన్ని ధ్వంసం చేయడం అనేది హేయమైన చర్య అన్నగారి విగ్రహం పై దాడి అంటే,తెలుగు వారిఆత్మ గౌరవం పై దాడి అన్నట్లే అని ఆయన అబిమానుల మనోభావాలనుదెబ్బ తీసినట్లేనని, ఇలాంటి వికృత చేష్టలు విడనాడాలని ప్రజాస్వామ్యంలో ఇలాంటి సంఘ విద్రోహ చర్యలను ఖండిస్తూ ఇలాంటి చర్యలకు పాల్పడిన దుండగులను పట్టుకొని కఠినంగా శిక్షించాలి.ఇలాంటి చర్యలను ప్రతి ఒక్కరూ పార్టీలకు రాజకీయాలకతీతంగాఖండించాలి భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా దోషులను సాధ్యమైనంత త్వరగా గుర్తించి వారిని చట్టపరంగా కఠినంగా శిక్షించాలని కోరారు.

# ప్రైవేటు గార్డులను పాటించుకోరా?




**అవమానకరంగా మాట్లాడిన అధికారి..**

నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి అనిల్ భగత్ :

మంచిర్యాల జిల్లా మందమర్రి సింగరేణి ఆస్తులకు రక్షణగా నిలిచిన ప్రైవేటు గార్డులకు నెల రోజులు కావస్తున్నా అధికారుల నిర్లక్ష్యం కారణంగా విధులు లేక తీవ్రంగా నష్టపోతున్నారు. ప్రైవేటు సెక్యూరిటీ కాంట్రాక్ట్ కు సంబంధించి కాంట్రాక్టర్ కాలపరిమితి ముగియడం మరో వైజాగ్ కాంట్రాక్టర్ టెండర్ సొంతం చేసుకోవడం జరిగింది. సదురు కాంట్రాక్టర్ ఆలస్యం కారణంగా ఇతర కాంట్రాక్టర్లకు టెండర్ ఇచ్చే అవకాశం ఉన్నప్పటికీ నిమ్మకు నీరెత్తినట్లు ప్రవర్తించే అధికారుల తీరుకు గార్డుల విధులు లేక శుక్రవారం ఏరియా జిఎం కార్యాలయం ఎదుట బైఠాయించి ఆవేదన వ్యక్తంచేశారు. గనులు మూసివేత పేరుతో ఉన్న సిబ్బందిలో నుండి ఆరుగురు గార్డులను తొలగింపు జరుగుతోందని కొంతకాలం తర్వాత తిరిగి తీసుకోవడం జరుగుతుందని చెప్పినట్లు తెలుస్తోంది. వాస్తవానికి కాంట్రాక్టర్లు టెండర్ ముగింపుకు ముందే అధికారులు అప్రమత్తంగా వ్యవహరించి టెండర్ ప్రక్రియను పూర్తి చేస్తారు. అధికారులు కాలయాపన కాంట్రాక్టర్ నిర్లక్ష్యం కారణంగా 25రోజులుగా గార్డులకు డ్యూటీలు లేక ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి, ఇతర కార్మిక సంఘాల నేతలు, కార్యాలయం చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్న పట్టించుకునే నాథుడే కరువయ్యారు. తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఓ అధికారిని సంప్రదించగా గార్డుల పట్ల అధికారి అవమానకరమైన మాటలు మాట్లాడినట్లు సమాచారం.

# ఫిర్యాదులు చేసిన పట్టించుకోని శేరిలింగంపల్లి టౌన్ ప్లానింగ్ అధికారులు

శేరిలింగంపల్లి నీలగిరి వార్త



రైల్వే అండర్ బ్రిడ్జి నుండి మసీద్ బండ వెళ్లే ప్రధాన రహదారికి ఆనుకొని శ్రీ సాయి మెడికల్ అండ్ జనరల్ స్టోర్ షాపు పక్కన ఎలాంటి అను మతులు లేకుండా మూడు వైపులా 5 అంతస్తుల భవ న ములు ఉండగా సెల్లార్ గుంత తీసి నిర్మాణం చేస్తున్నా టౌన్ ప్లానింగ్ అధికారులు పట్టించు కోవటం లేదని చుట్టుప్రక్కల ఆపార్ట్ మెంట్ వాసులు వాపోతున్నారు. గత వారం క్రిందట అంజయ్య నగర్ లో ఆ పార్ట్ మెంట్ కూలిన సంఘటన మరవక ముందే మళ్ళీ మళ్ళీ అలాగే తప్పిదాలు జరుగుతుండడం ప్రజలను కలవర పెడుతుంది. ఎంత ప్రమాదం జరిగిందో అలాంటి ప్రమాదాలు జరగక ముందే తగిన చర్యలు తీసుకోవాలని అధికారులు కోరుతున్నారు. ఇట్టి సెల్లార్ పైన ఫిర్యాదులు చేసిన ఏసీపీ గాని డిప్యూటీ కమిషనర్ గాని ఎలాంటి చర్యలు తీసుకోలేక పోవడం పరిపాటి అయింది వెంటనే ఇట్టి సెల్లార్ గుంత ను పూడ్చి ప్రజల ప్రాణాలను కాపాడాలని స్థానికుల కోరుతున్నారు.

# మునగాల గ్రామం వాసికి, మండల ఆర్ట్‌లో జాతీయ గోల్డ్ మెడల్ ఎంపికైన గట్టు శశిమేఘన్

మునగాల ప్రతినిధి నీలగిరివార్త: నవంబర్ 22




మునగాల: మండల కేంద్రానికి చెందిన మునగాల గ్రామం వాసి, గట్టు గురు మూర్తి కుమారుడు గట్టు శేషిమేఘాన్ 7వ తరగతి హుజుర్నగర్ చదువు తున్నాను సెప్టెంబర్ లో జరిగిన రంగోస్తావ్ కాంపిటీషన్ లో పాల్గొనాడు అందులో టాపిక్ ఆర్ట్ కలరింగ్ కాంపిటీషన్ లో జాతీయ స్థాయి లో గోల్డ్ మెడల్ వచ్చింది. దినికి సహకరించిన, గైడ్ చేసిన ఆర్ట్ సార్ డాక్టర్. నాగజాను సూరేపల్లి మరియు హౌస్ పేరెంట్,ప్రిన్సిపాల్ ,గ్రామంలో బంధువులు, కృతజ్ఞతలు తెలియజేసినారు. గట్టు శేషి మేఘన్ 2025 జనవరి లో జరిగే అంతర్జాతీయ లో ఆర్ట్ కాంపిటీషన్ లో కూడా పాల్గొని,గోల్డ్ మెడల్ గ్రామం కు, స్కూల్ కి మంచి పేరు తేవడానికి ప్రయత్నం చేస్తాను అన్నాడు.2024 లో జాతీయ, అంతర్జాతీయ లో గోల్డ్ మెడల్ వచ్చినాయి తండ్రి , బంధువులు, గురువులు అభినందనలు తెలిపినారు.

# ఉమ్మడి నల్లగొండ జిల్లా ఓపెన్ చెస్ టోర్నమెంట్




నీలగిరి వార్త, సూర్యాపేట:-

ఉమ్మడి నల్లగొండ జిల్లా ఓపెన్ మరియు అండర్ 11,15. బాల, బాలికలకు చెస్ టోర్నమెంట్ నవంబర్ 24 న నిర్వహిస్తున్నట్లు జిల్లా చెస్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శి, గండూరి కృపాకర్, ఎల్ సతీష్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి చెస్ పోటీలు ఓపెన్ మరియు అండర్ 11, 15 బాల, బాలికలకు స్థానిక (టి. టి. డి )కళ్యాణ మండపంలో నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ పోటీలలో గెలుపొందిన వారికి నగదు బహుమతి తో పాటు షీల్డ్స్ మరియు ప్రశంస పత్రాలు అంది ఇస్తామని వారు తెలిపారు. ఈ అవకాశాన్ని ఉమ్మడి నల్లగొండ జిల్లా చదరంగం క్రీడాకారులు ఉపయోగించుకోవాలని వారు కోరారు. వివరాలకు ఎల్ సతీష్ కుమార్ కార్యదర్శి, చరవాణి నెం. 9394753343 సంప్రదించాలని తెలిపారు.

# కుడా వైస్ చైర్మన్ ను సన్మానించిన రాష్ట్ర నాటక సంఘ సమాఖ్య సభ్యులు



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

రాష్ట్ర నాటక సంఘ సమాఖ్య సభ్యులు కుడా వైస్ చైర్మన్/ బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే ను బల్దియా ప్రధాన కార్యాలయంలో కలిసి శాలువాతో సత్కరించి పుష్పగుచ్చం అందజేశారు.

ఈ సందర్భం గా రాష్ట్ర నాటక సంఘ సమాఖ్య సభ్యులు మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్ జిల్లా కే తలమానికం గా కళా క్షేత్ర నిర్మాణాన్ని చేపట్టి ముఖ్యమంత్రి చేతులమీదుగా ప్రారంభించడం వల్ల కళాకారులకు కళా ప్రదర్శనలు నిర్వహించడానికి వేదిక గా మారిందని కళా క్షేత్ర నిర్మాణం పూర్తి అయ్యే వరకు నిరంతరం పర్యవేక్షించిన వైస్ ఛైర్మెన్ కు ఈ సందర్భం గా కళాకారులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాటక సంఘ సమాఖ్య అధ్యక్షులు ఆకుల సదానందం వరంగల్ హనుమకొండ జనగామ జిల్లాల నాటక సంఘ సమాఖ్య అధ్యక్షులు రమేష్ బిక్షపతి రవీందర్ రాష్ట్ర ఐక్య వేదిక కార్యవర్గ సభ్యులు జనార్ధన్ రాష్ట్ర పరిశీలకులు బాలాజీ వరంగల్ హనుమకొండ జిల్లాల కోశాధికారులు ప్రసాద్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## మాలల సింహగర్జన పోస్టర్ ఆవిష్కరణ

**ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి నియోజకవర్గ కన్వీనర్ దగ్గుపాటి బాబురావు.**



నీలగిరి వార్త, హుజూర్ నగర్

సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్రంలోని టౌన్ హాల్ నందు ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి నియోజకవర్గ కన్వీనర్ దగ్గుపాటి బాబురావు అధ్యక్షతన వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి సమావేశం ఏర్పాటు చేసి మాలల సింహగర్జన పోస్టర్ శుక్రవారం ఆవిష్కరించారు. అనంతరం దగ్గుపాటి బాబురావు మాట్లాడుతూ డిసెంబర్ 1వ,తేదీన తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్ మహా నగరంలో జరిగే మాలల సింహ గర్జన సభను విజయవంతం చేయాలని,మాలల ఆత్మగౌరవం కోసం తమ ఉనికి కోసం పోరాడాల్సిన సమయం వచ్చిందని, ఎందులో తాము తీసిపోమని,మాలల అస్తిత్వానికి ప్రమాదం వాటిల్లుతుందని, కనుక డిసెంబర్ 1వ,తేదీన మాలల సింహ గర్జనను విజయవంతం చేయాలని అన్నారు.మాలల ఐక్యత సాటి చెప్పాల్సిన సమయం వచ్చిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాల కుటుంబ సభ్యులు,ఇట్టిమల్ల బెంజిమెన్, గొట్టిముక్కల రాములు,కోల్లపూడి దయాకర్,ఇట్టిమల్ల శీను,సప్పిడి సావిత్రి, దాసరి పున్నయ్య,పెద్ద మాలలు,కుడిచేటి ఇర్మియ,మామిడి ఇమ్మానియేల్, కోల్లపూడి ఏసురత్నం,సప్పిడి సైదులు, పాలడుగు రాజు,బొప్పన రాజు,బండి భాస్కర్,బొల్లెద్దు అరుణ్,పాశం నరసింహారావు,గొబ్బి రాము,ఇట్టిమల్ల వినోద్,మాడుగుల దశరథ్,కామల్ల రాజా, కోల్లపూడి ప్రవీణ్,కోల్లపూడి రవి,రమేష్, కుడిచెట్టి జగన్,కుడిచెట్టి కళ్యాణ్, కోల్లపూడి కర్ణాకర్,ఈసం రాములు తదితరులు పాల్గొన్నారు.

## సి.డి.పి.ఓ ఆర్ వెంకటలక్ష్మి చేతుల మీదుగా అక్షరాభ్యాసం

**పాలకీడు మండల సూపర్వైజర్ ఆర్ సునీత, అంగన్వాడి టీచర్ విజయలక్ష్మి**

**పాప ఇరుకు జయశ్రీ, తల్లి సుధా, నాగరాజు**





నీలగిరి వార్త పాలకీడు

పాలకవీడు మండల కేంద్రంలోని అంగన్వాడి స్కూలు నందు శుక్రవారం రోజున ఇరుకు నాగరాజు సుదా,ల ద్వితీయ కుమార్తె ఇరుకు జయశ్రీకి సిడిపిఓ వెంకటలక్ష్మి, పాలకవీడు మండల సూపర్వైజర్ సునీత, అంగనవాడి టీచర్ విజయలక్ష్మిలచే అక్షరాభ్యాసం చేయించి, ఆశీర్వదించటం జరిగింది. అంగన్వాడి ఆయమ్మ చేపూరి దుర్గమ్మ, పాలకీడు మండల అంగన్వాడీ టీచర్లు గ్రామస్తులు, అంగన్వాడి స్కూల్ పిల్లలు, పిల్లలు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## టీఎస్ సిపియస్ ఈయు రాష్ట్ర ఉపాధ్యక్షునిగా కిరణ్ కుమార్ ఎన్నిక



దేవరకొండ నీలగిరి వార్త

తెలంగాణ రాష్ట్ర కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయిస్ టి ఎస్ సి పి ఈ ఎస్ యు యునియన్ రాష్ట్ర అధ్యక్షుని గా గుర్రంపూడు మండలం ఎంపీపీఎస్ పల్లెపహాడ్ పాఠశాలలో ఎస్జీటీ ఉపాధ్యాయుడుగా పనిచేస్తున్న కె. కిరణ్ కుమార్ ఎన్నికయ్యారు.టి ఎస్ సి పి ఎస్ఈ యు కేంద్ర కార్యాలయం లో నిన్న జరిగిన సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఈయన గతంలో టీఎస్ సిపిఎస్ఈ యు ఉమ్మడి జిల్లా అధ్యక్షుడిగా 5 సంవత్సరాలు బాధ్యతలు నిర్వర్తించడం జరిగింది.ప్రస్తుతం పిఆర్ టి యు టి ఎస్ నల్లగొండ జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు(1) గా ఉన్నాడు.ఈ సందర్భంగా కిరణ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర శాఖ కార్యాచరణ మేరకు సి పి యస్ విధానం ని రద్దు చేసి పాతపెన్షన్ విధానం ను పునరుద్ధరించేవరకు పోరాటం దశల వారిగా చేస్తామని తెలిపారు.తన ఎన్నికకు సహకరించిన రాష్ట్ర అధ్యక్షుడు స్థితప్రజ్ఞ కి, ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ కి, కోశాధికారి నరేష్ గౌడ్ కి కృతజ్ఞతలు తెలిపాడు.ఈ సమావేశం లో నల్గొండ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు యాకోబు, విజయ్ కుమార్, కోశాధికారి నంద కుమార్ , రాష్ట్ర నాయకులు మ్యాన పవన్, పోలా శ్రీనివాస్, పున్న సోమనాథ్,సురేందర్ సింగ్‌లు పాల్గొన్నారు.

## ప్రతి ఉదయాన్ని సుప్రీమ్ టీ పొడితో స్వాగతించాలి

**నీలోఫర్ సుప్రీమ్ టీ పొడి కేవలం ఛాయ్ కాదు... చార్జర్**



నీలగిరి వార్త, సూర్యాపేట:-

ప్రతి ఉదయాన్ని సుప్రీమ్ టీ పొడితో స్వాగతించాలని నీలోఫర్ కంపెనీ డీలర్ మొరిశెట్టి శేఖర్ అన్నారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని రాఘవప్లాజా వద్ద నిలోఫర్ కంపెనీకి చెందిన ప్లాటినం, సుప్రీమ్, డబుల్ డీ లైట్ టీ పొడులను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. నిలోఫర్ కంపెనీకి చెందిన ఈ టీ పొడులు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విశేష ఆదరణ పొందుతున్నాయన్నారు. నిలోఫర్ సుప్రీమ్ టీ పొడితో ఛాయ్ కేవలం ఛాయ్లా కాకుండా చార్జర్లా పని చేస్తుందన్నారు. నిలోఫర్ కంపెనీకి చెందిన ఆయా టీ పొడిలు సామాన్య, మధ్య తరగతి ప్రజలందరికి అందుబాటు ధరలో అన్ని దుకాణాల్లో లభ్యమవుతున్నాయని ప్రజలు ఒక్క సారి రుచి చూసి ఆదరించాలన్నారు. నిలోఫర్ కంపెనీకి చెందిన సుప్రీమ్ టీ పొడితో అక్కడే ఛాయ్ చేసి రుచి చూపించడంతో పట్టన ప్రజలు పెద్ద సంఖ్యలో ఆ టీపొడిని కొనుగోలు చేశారు. ఈ కార్యక్రమంలో కంపెనీ పీఎస్ఐ సురేష్ బాబు, మేనేజర్ త్రిగుణ, తదితరులు ఉన్నారు.

## అత్యంత వైభవంగా లక్ష తులసి పూజ

**విశేష సంఖ్యలో పాల్గొన్న భక్తజన బృందం**

నీలగిరి వార్త, హుజూర్ నగర్

సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్రంలో అతి పురాతనమైన,కాకతీయుల కాలంనాటి రామాలయంలో కార్తీకమాసం సందర్భంగా లక్ష తులసి పూజ శుక్రవారం అత్యంత వైభవంగా జరిగింది.

ప్రాతఃకాలార్చన జరిపి లక్ష తులసిని పట్టణ పురవీధుల గుండా మేళ తాళాలతో ఊరేగింపు నిర్వహించారు.శ్రీ వేణుగోపాలస్వామి,గోదాదేవి మూలమూర్తులకు పంచామృతాలతో, పంచసూక్తలతో అభిషేకం చేశారు. నూతన పట్టు వస్త్రాలతో,పూలు,తులసి మాలలతో అలంకరించి మండపంలో భద్ర పీఠంపై వేంచేయింప చేసి ఆలయ అర్చక స్వాములు లక్ష తులసి అర్చన జరిపారు. పదిమంది ఋత్వికులు విష్ణు సహస్రనామార్చన పారాయణం చేయగా, మరో 10 మంది అర్చక స్వాములు తులసిని స్వామి వారికి అలంకరించారు. ఇట్టి పూజ సందర్భంగా దేవాలయాన్ని పూలదండలతో అందంగా అలంకరింపజేశారు.ఇట్టి కార్యక్రమాన్ని ప్రతి సంవత్సరం వార్షికంగా రైతు మహిళా భక్త బృందం జరిపించడం ఆనవాయితీగా వస్తుంది. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో



దేవాలయ కార్యనిర్వహణాధికారి గుజ్జుల కొండారెడ్డి,పశ్య పిచ్చమ్మ, కంచర్ల అరవింద్ రెడ్డి,కోట వెంకట రామమ్మ, కోట లక్ష్మీపార్వతి,కోట సూర్యప్రకాష్ రావు, పొను గుబాటి అశోక్, అర్చకులు నరసింహాచార్యులు,మురళీ కృష్ణమాచార్యులు, భాస్కరా చార్యులు,దామోదరా చార్యులు, ఎం వి ఎన్ అచార్యులు, జగన్నాథ చార్యులు తదితరులు పాల్గొన్నారు.

## దేవరకొండ డిపోలో ఏడుగురు ఉద్యోగులకు ప్రగతి చక్ర అవార్డులు

**అవార్డుల ప్రశంస పత్రాలు అందజేసిన ఆర్ఎం**

**అభినందించిన దేవరకొండ డిఎం**





దేవరకొండ నీలగిరి వార్త

నల్గొండ రీజియన్ పరిదిలో ప్రతి మూడు నెలలకు ఒకసారి జరిగే త్రైమాసిక ప్రగతి చక్ర అవార్డు లను రీజినల్ మేనేజర్ రాజశేఖర్ అందజేశారు.. ఇందులో దేవరకొండ డిపో నుండి అత్యధికంగా ఏడుగురు ఉద్యోగులు ప్రగతి చక్ర అవార్డులు పొందారు..అంతేకాక దేవరకొండ బస్ స్టేషన్ రీజియన్ స్థాయిలో ఉత్తమ బస్ స్టేషన్ గా అవార్డు దక్కించుకుంది. ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉద్యోగులకు ప్రోత్సాహకాలు, ప్రశంసా పత్రాలు అందజేశారు. రీజినల్ మేనేజర్ మాట్లాడుతూ రాబోయే రోజుల్లో ఇదే స్ఫూర్తి కొనసాగిస్తూ రాష్ట్రంలోనే అన్ని రంగాల్లో నల్గొండ రీజియన్ ను నెంబర్ వన్ గా నిలపాలని అన్నారు, దేవరకొండ డిపో మేనేజర్ రమేష్ బాబు, అసిస్టెంట్ మేనేజర్ సైదులు, అవార్డు గ్రహీతలకు శుభాకాంక్షలు తెలియజేశారు...

## ట్యాక్సి డ్రైవర్ ల సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుంది

**డ్రైవింగ్ సమయంలో ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి**

**ఎఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ రెడ్డి, పిసిసి సభ్యులు, పబ్లిక్ క్లబ్ కార్యదర్శి కొప్పుల వేణారెడ్డి**

**భారీ ర్యాలీ నిర్వహించిన డ్రైవర్‌లు**



నీలగిరి వార్త, సూర్యాపేట:-

ట్యాక్సి డ్రైవర్ ల సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుందని, ఎల్లవేళలా డ్రైవర్ లకు అందుబాటులో వుండి, ఎటువంటి కష్టం వచ్చినా వారిని ఆదుకుంటామని ఎఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ రెడ్డి, పిసిసి సభ్యులు, పబ్లిక్ క్లబ్ కార్యదర్శి కొప్పుల వేణారెడ్డి అన్నారు. శుక్రవారం సాయంత్రం కాంగ్రెస్ పార్టీ అనుబంధ యూనియన్ ఐఎన్ టియుసికి అనుబంధంగా కొత్త బస్టాండు ఎదురుగా ఏర్పాటు చేసిన సూర్యాపేట లైట్ మోటార్ వెహికిల్ డ్రైవర్‌ల యూనియన్ కార్యాలయాన్ని వారు ప్రారంభించారు. కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘం ఐఎన్ టియుసిలో చేరినందుకు డ్రైవర్ లకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డ్రైవర్ లలో పేదవారికి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేస్తామని అన్నారు. డ్రైవర్ లు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, జాగ్రత్తగా గమ్యస్థానాలకు చేరుకోవాలని అన్నారు. డ్రైవర్ లు అందరూ ఐకమత్యంతో కలిసిమెలిసి పనిచేయాలని, యూనియన్ బలోపేతానికి క్రిషి చేయాలని అన్నారు. ప్రతి ఒక్క క్యాబ్ డ్రైవర్ వివరాలు యూనియన్ వద్ద వుండాలని చెప్పారు. మాజీ మంత్రి, నియోజకవర్గం ఇంఛార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి ఎల్లప్పుడూ కార్మికులు, పేదల పక్షాన నిలిచి వారి సంక్షేమం కోసం ప్రభుత్వ పథకాలు అమలు చేశారని అన్నారు. సూర్యాపేట లైట్ మోటార్ వెహికిల్ డ్రైవర్ ల నూతన కమిటీకి అభినందనలు తెలిపారు. అంతకు ముందు డ్రైవర్ లు భారీ ర్యాలీ నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అంజర్ ఆలి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ , వార్డు కౌన్సిలర్ కక్కిరేణి శ్రీనివాస్, చంచల శ్రీనివాస్, సూర్యాపేట లైట్ వెహికిల్ డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షులు పెరుమాళ్ల ప్రవీణ్, గౌరవ అధ్యక్షులు కాసాని పాపయ్య గౌడ్, వ్యవస్థాపక అధ్యక్షులు జంగం మహేష్, ప్రధాన కార్యదర్శి కప్పల ఉపేందర్ గౌడ్, ఉపాధ్యక్షులు ముజ్జు భాయ్, కోశాధికారి షారుఖ్, గౌరవ సలహాదారులు చింత ప్రదీప్, దేవ చిన్ని, సభ్యులు బాలు నాయక్, మొండికత్తి వెంకన్న, కోడి సైదులు, నాగేందర్, కరుణాకర్ రెడ్డి, గౌస్, బడుగుల చంద్రశేఖర్ , డ్రైవర్ లు పాల్గొన్నారు.

## పలు పాఠశాలలను ఆకస్మికంగా సందర్శించిన ఎంఇఓ

నీలగిరి వార్త పాలకవీడు



పాలక వీడు మండలంలోని పలు పాఠశాలలను మండల విద్యాధికారి ఇంజమూరి కాటయ్య ఆకస్మికంగా సందర్శించి పాఠశాలల్లోని విద్యార్థుల హాజరు,మధ్యాహ్న భోజనం రుచి,నాణ్యత,ఉపాధ్యాయులు విద్యార్థులకు పాఠ్యాంశాలను బోధించే విధానం పాఠశాలలో నిర్వహిస్తున్న వివిధ రకాల రికార్డులను పరిశీలించి పలు సూచనలు చేశారు.ఈ సం దర్భంగా గుండె బోయిన గూడెం,నర్లెంగలగూడెం ప్రాథ మిక పాఠశాలలను సందర్శించారు.డిఎస్సీ 2024 ద్వారా నియామకమై ఆయా పాఠశాలలో నూతనంగా విధులలో చేరిన ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు.ప్రాథమిక స్థాయిలో విద్యా వ్యవస్థ బలోపేతం కావాలంటే నాణ్యమైన బోధన జరగాలన్నారు. ఎఫ్ఎల్ఎన్ ఆధారంగా సులభమైన రీతిలో అర్థవంతంగా బోధన జరిగితే విద్యార్థులకు ఉపయు క్తంగా ఉంటుందన్నారు.బోధనాభ్యసన లో విద్యార్థులు చైతన్య వంతంగా ఆహ్లాదకర వాతావరణంలో నేర్చుకుం టారని పేర్కొన్నారు.ప్రభుత్వ పాఠశాలల లో మౌలిక వస తుల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాలల ఆధ్వర్యంలో చేపట్టిన సివిల్ వర్క్ ని ఆయా కమిటీలు తొందరగా పూర్తి చేయాలన్నారు.ఈ విషయంలో అలసత్వం వహించరాదని అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీలకు సూచించారు.జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బొత్తలపాలెం మరియు ఎంపిపిఎస్ బొత్తలపాలెం పాఠశాలలో మధ్యాహ్నం భోజనం వుండే విధానం పరిశుభ్రత ల గురించి ప్రత్యేకంగా అడిగి తెలుసుకోవడమే కాకుండా విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం రుచి చూసి సంతృప్తి వ్యక్తం చేస్తూ వంట ఏజెన్సీలకుపలు సూచనలుచేయడంజరి గింది. బోధనతో పాటు విద్యార్థులకు పౌష్టికాహారం అందించడానికి ప్రభుత్వంఅందించేమధ్యాహ్నభోజనంఅత్యంత పరిశుభ్రమైన వాతావరణంలో వండించాలని మండలం లోని సమస్తపాఠశాలలప్రధానోపాధ్యాయులకు సూచించారు.

## సిపిఎం పార్టీ మండల కార్యదర్శిగా కామ్రేడ్ బుర్రి శ్రీరాములు

మునగాల ప్రతినిధి నీలగిరి వార్త: నవంబర్ 22:

సిపిఎం మండల కార్యదర్శిగా కలకోవ గ్రామానికి చెందిన సీనియర్ సిపిఎం నాయకులు బుర్రి శ్రీరాములు ఏకగ్రీవంగా ఎంపికయ్యారు మండలంలోని గణపవరం గ్రామంలో శుక్రవారం నిర్వహించిన సిపిఎం మండల ఎనిమిదవ మహాసభలో ఎంపిక చేసినట్లు ఆ పార్టీజిల్లాకార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి తెలిపారు, ఈ సందర్భంగా నూతనంగా ఎంపికైన బుర్రి శ్రీరాములు మాట్లాడుతూ, సిపిఎం పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని ప్రజల సమస్యలపై నిరంతరం ఉద్యమాలు నిర్వహిస్తానని తన ఎంపిక పట్ల సహకరించిన జిల్లా మండల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు ఈ సందర్భంగా నాయకులు బంధువులు స్నేహితులు శ్రేయోభిలాషులు ఆయనకు అభినందనలు తెలిపారు ఈయనతో పాటు మరి కొంతమంది మండలకమిటీ సభ్యులు గాఎంపికయ్యారు ఈ కార్యక్రమంలో సిపిఎం



నాయకులు, కార్యకర్తలు, తదితరులు, పాల్గొన్నారు...

## పోలిశెట్టి బిక్షపతి మృతి బాధాకరం

దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ పట్టణానికి చెందిన ఎల్ఐసి డెవలప్మెంట్ రిటైర్డ్ డెవలప్మెంట్ ఆఫీసర్ బిజెపి వ్యవస్థాపకులు మృదుస్వభావి మేధావి పోలిశెట్టి బిక్షపతి మృతి బాధాకరమని దేవరకొండ ఆ పట్టణ ఆర్య వైశ్య సంఘం అధ్యక్షులు చీదెళ్ల వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం ఆయన బిక్షపతి పార్థివ దేహానికి పూలమాలలు వేసి ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలియజేశారు.

## శ్రీ శ్రీ భక్త మార్కండేయ స్వామి దేవాలయంలో ఆకాశ కార్తీక దీపోత్సవాలు



దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ పట్టణంలోని ఉప్పు వాగు వద్ద గల శ్రీ శ్రీ భక్త మార్కండేయ స్వామి దేవాలయంలో శుక్రవారం ఆకాశ దీపోత్సవ కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా దేవాలయ అధ్యక్షులు వనం జగదీశ్వర్ మాట్లాడుతూ ప్రతిరోజు దేవాలయంలో ఆకాశ దీపోత్సవ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు భక్తులు విశేషంగా పాల్గొంటూ ఆకాశదీపం కార్యక్రమంలో దీపా కాంతులను వెలిగించి పూజలు నిర్వహిస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో వనం జగదీశ్వర్ మాకం చంద్రమౌళి, గడ్డం సదానంద్ శోభారాణి, వడ్డేపల్లి వెంకటరెడ్డి కౌమిది, చిట్యాల యామిని, ముసిని అంజన్, , పున్న వెంకటేష్ నేత ఆలయ ప్రధాన అర్చకులు రవి స్వామి, తదితరులు పాల్గొన్నారు.

## స్వర్గీయ నేనావత్ హన్మంతు నాయక్ విగ్రహా ఆవిష్కరణ



దేవరకొండ నీలగిరి వార్త

కొండమాల్లెపల్లి మండల పరిధిలోని గాజీనగర్ వద్ద్య తండా గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ స్వర్గీయ నేనావత్ హన్మంతు నాయక్ విగ్రహా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొని,వారి విగ్రహాన్ని పూలమాల వేసి ఘన నివాళి అర్పించి,వారి సేవలను కొనియాడారు .ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నేనావత్ హన్మంతు నాయక్ చేసిన సేవలు చిరస్మరణీయం అని ఎమ్మెల్యే అన్నారు. నేనావత్ హన్మంతు ఆశయ సాధనకు కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా,మండల పార్టీ అధ్యక్షులు వేమన్ రెడ్డి,మాజి ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి, కొండమల్లేపల్లి పిఎసిఎస్ చైర్మన్ డాక్టర్ వేణుధర్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు, నాయకులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ములకలపల్లి రాములమ్మమరణం తీరని లోటు

**సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం**



మునగాల ప్రతినిధి నీలగిరివార్త: నవంబర్ 22

మునగాల : సిపిఎం సీనియర్ నాయకురాలు ములకలపల్లి రాములమ్మ మరణం తీరని లోటు అనిసిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు.శుక్రవారంవ్యవసాయ కార్మిక సంఘం జిల్లాఅధ్యక్షులు ములకలపల్లి రాములు మాతృ మూర్తి ములకలపల్లి రాములమ్మ (95) అనారోగ్యంతో బాధప డుతూ కొక్కిరేణి గ్రామంలో మృతి చెందారు.ఆమె మృతదే హాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళి అర్పించారు.ఈ సం దర్భంగా తమ్మినేని మాట్లాడుతూ,అనేక పోరాటాలకు నిలయమైన కొక్కిరేణి గ్రామంలో నిరుపేద దళిత కుటుంబంలో పుట్టిన రాములమ్మ తన కొడుకు ములకలపల్లి రాములు, ఎన్నో కష్టాలు పడి విద్యాభ్యాసం నేర్పి ఈ ప్రాంతంలో సింగిల్ విండో డైరెక్టర్ గా,జడ్పి టిసిగా, ఎంపీపీగా,సిపిఎం పార్టీ రాష్ట్రకమిటీ సభ్యులుగా,జిల్లా కార్య దర్శిగా ములకలపల్లి రాములు ను తయారుచేశారని అన్నారు.తన కొడుకునుకమ్యూనిస్టు ఉద్యమానికి అంకితం చేసిన గొప్పనాయకురాలు ములకలపల్లి రాములమ్మ అన్నారు.ఆమెఆశసాధన కోసం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలోసిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యులు జూలకంటి రంగారెడ్డి, సిపిఎం జిల్లా కార్యదర్శిమల్లు నాగార్జున రెడ్డి, జిల్లాకార్య దర్శివర్గసభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, కొలిశెట్టి యాదగిరిరావు, మేదరమెట్ల వెంకటేశ్వరరావు,మట్టి పెల్లి సైదులు, వ్యవసాయకార్మిక సంఘం జిల్లాఅధ్యక్షులుములకలపల్లి రాములు,సిపిఎం జిల్లాకమిటీ సభ్యులుపులుసు సత్యం,బుర్ర శ్రీనివాస్, కందాల శంకర్ రెడ్డి, కందగట్ల అనంత ప్రకాష్, వట్టెపు సైదులు, మిట్టగడుపుల ముత్యాలు,ధనియాకుల శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్లో ఉన్నటువంటి 8500 కోట్ల రూపాయల ఫీ టీవీ రియంబర్స్మెంట్ , స్కాలర్షిప్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలి

**ఏ.ఐ.ఎస్.బి, రాష్ట్ర కన్వీనర్ హకీమ్ నవీద్.**



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

తక్షణమే రాష్ట్రం వ్యాప్తంగా పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ మరియు స్కాలర్షిప్ బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ అఖిల భారత విద్యార్థి బ్లాక్ ఏ.ఐ.ఎస్.బి ఆధ్వర్యంలో రంగసాయిపేట జంక్షన్ లో ధర్నా చేపట్టడం జరిగింది ఈ సందర్భంగా ఏ.ఐ.ఎస్.బి రాష్ట్ర కన్వీనర్ హకీమ్ నవీద్ మాట్లాడుతూ విద్యారంగ సమస్యలు పరిష్కరిస్తామని ఎన్నికల ముందు హామీ ఇచ్చి అధికారంలో వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో వైఫల్యం చెందిందని ఆయన ఆరోపించారు గత కొన్ని ఏళ్లుగా రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్లో ఉన్నటువంటి స్కాలర్షిప్ బకాయిలను ప్రభుత్వం విడుదల చెయ్యకపోవడం వలన పేద మధ్య తరగతి విద్యార్థులు ల భవిష్యత్తు కష్టతరంగా మారిందని ఆయన ఆయన ఆవేదన వ్యక్తం చేశారు మరో పక్కన డిగ్రీ విద్యార్థులకు సెమిస్టర్ పరీక్షలు ప్రారంభమవుతున్న తరుణంలో రాష్ట్ర ప్రభుత్వం ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను విడుదల చేయకపోవడం వలన ప్రైవేట్ డిగ్రీ కళాశాల యాజమాన్యాలు కళాశాలల ను మూసివేసి నిరవధిక సమ్మె కు పిలుపునిచ్చిన సందర్భంలో విద్యార్థుల భవిష్యత్తు ప్రశాంతంగా మారిందని ఆయన అన్నారు తక్షణమే కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సందర్భంలో విద్యార్థులకు ఇచ్చిన హామీ మేరకు కట్టుబడి పెండింగ్లో ఉన్నటువంటి స్కాలర్షిప్ మరియు రియంబర్స్మెంట్ బకాయిలను విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు లేని పక్షంలో ఉద్యమాలు మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏ.ఐ.ఎస్.బి ఉమ్మడి జిల్లా కన్వీనర్ రోహిత్, నగర నాయకులు సోహన్, ఇర్ఫాన్ , రాజు ,సుమన్ , నవీన్ మోహన్ , ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# గంగపుత్రులను ఏ బీసీ జాబితాలో చేర్చాలని వినతి పత్రం

**తెలంగాణ రాష్ట్ర గంగపుత్ర రాష్ట్ర కార్యదర్శి టంగుటూరి రాజేష్ ఖన్నా.**

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.



హైదరాబాద్ లోని జ్యోతి రావు ఫులే ప్రజా భవన్ లో జరిగిన ప్రజావాణిలో తెలంగాణ ప్రణాళిక సంఘం వైస్ ఛైర్మెన్ ప్రజావాణి ఇన్చార్జి డాక్టర్ చిన్నారెడ్డిని తెలంగాణ గంగపుత్ర సంఘం రాష్ట్ర కార్యదర్శి టంగుటూరి రాజేష్ ఖన్నా గంగపుత్ర మర్యాదపుర్వకంగా కలిసి గంగపుత్రులను ఎం బి సి ల జాబితాలో చేర్చాలని వినతి పత్రము అందించారు అనంతరము తెలంగాణ గంగపుత్ర సంఘం రాష్ట్ర కార్యదర్శి టుంగుటూరి రాజేష్ ఖన్నా గంగపుత్ర మాట్లాడుచు గత ప్రభుత్వము 36 బి సి కులాలను ఎం బి సి జాబితాలో చేర్చుతూ ఉత్తర్వులు ఇచ్చిందన్నారు సాంప్రదాయ మత్యకార గంగపుత్రులు కేవలం చేపల వేటే కుల వృత్తిగా జీవనం సాగిస్తూ పేదరికంలో ఉండి విద్య రాజకీయ ఆర్థిక సామజిక రంగలలో అత్యంత వెనుకబడి ఉన్నారన్నారు దేశములో చాలా రాష్టలలో సాంప్రదాయ మత్యకార గంగపుత్ర కులస్తులను ఎస్ టి ఎస్ సి లుగా గుర్తించారన్నారు తెలంగాణలో బి సి ఏ సీరియల్ నెంబర్ ఒకటిలో ఉన్న గంగపుత్రులను ఎం బి సి జాబితాలో చేర్చాలని తెలంగాణ ప్రణాళిక సంఘం వైస్ చైర్మన్ కు వినతి పత్రము అందించినట్లు తెలిపారు.

# వేధింపులకు గురౌవుతున్న మహిళలు మౌనం వీడి షీటీంకు ఫిర్యాదు చేయండి.

**వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా.**



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

మహిళలు ఎక్కడ్కైన ల్కైంగిక వేధింపులకు గురౌవుతుంటే మౌనం పాటించకుండా ధ్కైర్యంగా షీ టీంకు ఫిర్యాదు చేయాలని వరంగల్ పోలీస్ కమిషనర్ మహిళలు, విధ్యార్థునులకు పిలుపునిచ్చారు. వివిధ ప్రదేశాల్లో మహిళలు ఏవిధమైన ల్కైంగిక వేధింపులకు గురౌవుతున్నారు. తక్షణమే సదరు బాధిత మహిళలు స్పందించాల్సిన తీరుపై మహిళలకు అవగాహన కల్పించేందుకుగాను తెలంగాణ మహిళ రక్షణ విభాగం నూతనంగా రూపొందించిన వాల్పోస్టర్లను వరంగల్ పోలీస్ కమిషనర్ శుక్రవారం అవిష్కరించారు. ఈ సందర్బంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ మహిళలు బాలికల రక్షణకై ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతోంది. అలాగే మహిళలపై ల్కైంగిక దాడులకు పాల్పడిన పట్లకూడా పోలీసులు కఠినంగా వ్యవహరిస్తోంది. ప్రధానంగా మహిళలు, బాలికలు,అపరిచిత వ్యక్తులతో అప్రమత్తంగా వుండాలని, మీ వ్యక్తిగత సమాచారాన్ని వారితో పంచుకోవద్దని. ముఖ్యంగా సామాజిక మాధ్యమాల్లో పరిచమయమ్యే వ్యక్తులతో మరింత అప్రమత్తం వుండాలని.మహిళలు తాము పనిచేసే ప్రదేశాల్లోగాని,మరేక్కడ్కైన ల్కైంగిక వేధింపులకు గురౌవుతున్న, అలాగే ర్యాగింగ్ ముగుగులో విద్యార్థునులు సైతం వేధింపులకు గురౌవుతున్న మహిళలు, విధ్యార్థునులు, బాలికలు మౌనంతో వుందిపోకుండా, ధ్కైర్యంగా స్థానిక షీ టీం బృందాన్ని సంప్రదించాలని, మహిళల భద్రత కోసమే షీ టీం లేదా డయల్ 100 సమాచారం ఇవ్వాలిందిగా పోలీస్ కమిషనర్ మహిళలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమములో పరిపాలన విభాగం అదనపు డిసిపి రవి, స్పెషల్ బ్రాంచ్ ఏసిపి జితేందర్ రెడ్డి, వరంగల్ షీ టీం ఇన్స్పెక్టర్ సుజాతతో పాటు షీ టీం సిబ్బంది పాల్గోన్నారు.

# డిసెంబర్లో రైల్వే గుర్తింపు సంఘం ఎన్నికలు

**4,5 తేదిలలో పోలింగ్.**

**పోటీలో 6 గుర్తింపు యూనియన్లు.**

**హెూరాహెూరీ ప్రచారాలు.**

**స్వాతంత్రానికి ముందు నుంచి కార్మిక పోరాటాలు చేస్తున్న మజ్దూర్ యూనియన్.**

**మజ్దూర్ యూనియన్ లోకి ఇతర సంఘాల నేతల వలసల జోరు.**

**ఆందోళనలో ఇతర కార్మిక సంఘాలు.**

**మజ్దూర్ యూనియన్ గెలుపు నల్లేరు పై నడకే.**

**అన్నీ బ్రాంచుల్లో ఎర్ర జెండా ఎగరవేయడమే లక్ష్యంగా ప్రచారంలో దూసుకుపోతున్న మజ్దూర్ యూనియన్.**







వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

దక్షిణ మధ్య రైల్వేలో గుర్తింపు సంఘాల ఎన్నికలకు నగారా మోగింది .డిసెంబర్ 4 5 తేదీల్లో ఎన్నికలు నిర్వహించేందుకు సంసిద్ధం చేశారు. ఈ ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఆరు గుర్తింపు పొందిన రైల్వే కార్మిక సంఘాలు తమ అభ్యర్థులను రంగంలోకి దింపుతుంది. ఇదిలా ఉండగా గత ఎన్నికల్లో దండోరా మోగించిన ఏఐఆర్ఎఫ్ అనుబంధ సంస్థ సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ ప్రచారంలో దూసుకు పోతుందనే చెప్పాలి. రైల్వే కార్మికుల సమస్యలను ఎప్పటి కప్పుడు పరిష్కరించుకుంటూ ఉన్నతాధికారులకు కార్మికులకు వారధిగా ఉంటూ నిత్యం కార్మికుల హక్కుల కొరకు చేస్తున్న పోరాటాలకు ఆకర్షితులై ఇతర రైల్వే గుర్తింపు సంఘాల నాయకులు పెద్ద సంఖ్య లో సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్లోకి చేరుతున్నట్లు ఆ సంఘం నాయకులు తెలుపుతున్నారు.ముఖ్యంగా జోనల్ అధ్యక్షుడు కాల్వ శ్రీనివాస్ జనరల్ సెక్రటరీ శంకర్రావు సలహాలతో సికింద్రాబాద్ సెక్రటరీ పి రవీందర్ ప్రచారంలో దూకుడు పెంచారనే చెప్పాలి. జోన్ లోని కీలకమైన సికిందరాబాద్ డివిజన లోని కీలక బ్రాంచీలు అయిన సికిందరాబాద్, వరంగల్, కాజీపేట, డోర్నకల్ ,తాండూర్, రామగుండం, పరిగి, వికారాబాద్, లింగంపల్లి, ఆలేరు, పెద్దపల్లి, సికిందరాబాద్, ఖమ్మం, లాలగూడా బీదర్ మధిర జహీరాబాద్ ఇతర బ్రాంచ్లను కైవసం చేసుకోవడానికి ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారు. అందులో భాగంగా ఇతర సంఘాల నాయకులు డివిజన్ సెక్రెటరీ రవీందర్ సంప్రదింపుడు జరిపి ఎర్రజెండా గూటికి తీసుకు రావడంలో కీలకంగా మారారు. పెద్ద సంఖ్యలో ఇతర సంఘాల నాయకులు సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ లోకి తరలివస్తుండటంతో ఈ గుర్తింపు సంఘం ఎన్నికల్లో సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ విజయం నల్లేరు మీద నడకే అన్నట్లు కనిపిస్తుంది. సంఘ్ నాయకులు కూడా విజయం కోసం తీవ్రంగా శ్రమిస్తున్నప్పటికీ ఆ యూనియన్ కు సంబంధించిన కీలక నాయకులు గత కొంతకాలంగా మజ్దూర్ యూనియన్ లోకి చేరుతుండడంతో వారిలో ఆందోళనలు మొదలయ్యాయి. ఎలాగైన గెలవాలని కృతనిశ్చయంతో కార్మికుల వద్దకు వస్తున్నప్పటికీ ప్రచారంలో సంఘ్ నాయకులు కార్మికుల ఆధరాభిమానాలు రాబట్టుకోవడంలో వెనుకబడి ఉన్నారనే ప్రచారం కార్మిక వర్గాల్లో జోరుగా సాగుతుంది. ఇతర గుర్తింపు సంఘాలైన డి ఎం ఆర్ కె ,ఆర్ ఎం యు ,ఏ ఐ ఆర్ టి యు లు తమ మనగడ కొరకు తీవ్రంగా కృషి చేస్తున్నాయి. కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంస్థ అయిన సంఘ నాయకులు విపరీతంగా చేస్తున్నారు. దేశంలోని అన్ని జోన్లలో బలంగా ఉన్న ఏఐఆర్ఎఫ్ అనుబంధ సంస్థ అయిన సౌత్ సెంట్రల్ రైల్వే స్వాతంత్రానికి ముందు ఉంచి కార్మికుల హక్కుల కొరకు పోరాడుతుంది. ఎస్ సి ఆర్ ఎం యు పోరాటాలకు ఆకర్షితులై రైల్వేలో పని చేస్తున్న కార్మికులతో పాటు ఇటీవలే ఉద్యోగాలు పొందిన కార్మికులు తమ మద్దతును ఎర్రజెండాకే తెలుపుతున్నట్టు రైల్వే కార్మిక సంఘాల సమాచారం.

ఓ పీ ఎస్ సాధించేవరకు పోరాటం ఆగదు.

సికింద్రాబాద్ రైల్వే జోన్ ప్రెసిడెంట్ కాల్వ శ్రీనివాస్.

రైల్వే కార్మికులకు తీసుకువచ్చిన నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని వచ్చేవరకు ఎర్రజెండా పోరాటాలు ఆపేది లేదు. 8వ పే కమిషన్ కరెక్ట్ ఫిట్మెంట్ సెక్టార్ తో సాధించుకుందాం. రైల్వేలను ప్రైవేటుకరించకుండా అడ్డుకుంటాం. పెరుగుతున్న మార్కెట్ ధరలకు అనుగుణంగా అన్ని డిపార్ట్మెంట్ల కార్మికులకు పే స్కేల్ ను పెంచేలా చర్యలు తీసుకువచ్చేందుకు పోరాడుదాం.

రైల్వే కార్మికుల హక్కులు సాధించే వరకు నిద్రపోము.

సికింద్రాబాద్ డివిజన్ సెక్రెటరీ పి రవీందర్ మాట్లాడుతూ రైల్వే కార్మికుల కొరకు శతాబ్దానికి పైగా ఎర్రజెండా పోరాటాలు చేస్తుంది. ఏ రాజకీయ పార్టీలతో సంబంధం లేకుండా కార్మికుల కష్టాల్లో అండగా నిలబడుతున్నాము. ఆపద కాలంలో యూనియన్ కార్మికుల కుటుంబాలను ఆదుకుంటున్నాము. వారికి చెందాల్సిన పరిహారాలను వెంటనే అందించి కుటుంబాలకు అండగా నిలుచుంటున్నాము.

సౌత్ సెంట్రల్ మజ్దూర్ యూనియన్ ను ఆదరించి ఈ ఎన్నికల్లో అఖండ విజయాన్ని అందిగించాలని రైల్వే కార్మిక వర్గాలను కోరుచున్నాను.

**కార్మికులకు అండగా ఎర్రజెండా**

కాలేశ్వర్ (తాండూర్ బ్రాంచ్ సెక్రెటరీ మాట్లాడుతూ మజ్దూర్ యూనియన్ పోరాటాలతో పలు విజయాలు సాధించి రైల్వే కార్మికుల వెంట నిలుచుంది ఎర్రజెండా కార్మికులకు అండగా నిలబడే ఉంటుందని భరోసా రైల్వే కార్మికుల గుండెల్లో దశాబ్దాలుగా నాటక పోయింది.

గతంలో కార్మికుల కొరకు పోరాడి ఎన్నో విజయాలు సాధించిన సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ ప్రస్తుతం ముందున్న లక్ష్యాలను ఏర్పాటు చేసుకొని పోరాటాన్ని ఉధృతం చేస్తుంది. అందుకు అనుగుణంగా రైల్వే కార్మికుల మద్దతును కూడగట్టుకుంటుంది..

కార్మికుల హక్కులకై పోరాటాలు ఆగవు.

కామ్రేడ్ శంకర్ రావు మాట్లాడుతూ సౌత్ సెంట్రల్ రైల్వే జోన్ జనరల్ సెక్రెటరీ.

కార్మికులపై ఒత్తిడి తగ్గించేందుకు పోరా పోరాడుదాం .రైల్వే లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేసి తద్వారా కార్మికులపై పడుతున్న అధిక పని భారాన్ని తగ్గించాలి. కార్మికుల పోస్టులో సరెండర్ కాకుండా కాపాడుకుందాం. ట్రాక్ మెయింటైనర్స్ అందరికీ 8 గంటల పని విధానాన్ని ఏర్పాటు చేయాలి.

కార్మికుల కొరకు ఎల్డీసీఈ జిడిసిఈల కోటాను పెంచి విధిగా నియామక ప్రక్రియ చేపట్టాలి.కార్మికుల తల్లిదండ్రులందరికీ మెడికల్ ఫెసిలిటీస్ కల్పించటంతో పాటు ప్రివిలేజ్ పాసులు ఇవ్వాలి.లోకో పైలట్లు, ఎస్%డ%టీ, టిఆర్డీ, పాయింట్స్ మెన్,ఇంజనీరింగ్ ,ఆర్టిజెన్సులకు సేఫ్టీ రిస్క్ హార్ట్ షిప్ అలవెన్స్ పెంచాలి.

ప్రతి ఉద్యోగికి రావాల్సిన నాలుగు గ్యారెంటీ ప్రమోషన్ కొరకు పోరాడుదాం.

# దివ్యాంగులకు అండగా రాష్ట్ర ప్రభుత్వం

**వరంగల్ ఎంపీ కడియం కావ్య.**

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.



దివ్యాంగులు ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. హనుమకొండ %జీమీ% స్టేడియంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా దివ్యాంగుల క్రీడా మహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ క్రీడా పోటీలకు ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి గారితో కలసి ఎంపీ డా. కడియం కావ్య గారు ముఖ్యఅతిథిగా హాజరై వారి చేతులమీదుగా జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ఎంపీ మాట్లాడుతూ.. సమాజంలో దివ్యాంగులు అందరితోపాటు సమాన మేనని, ప్రభుత్వం దివ్యాంగులకు అండగా ఉంటుం దన్నారు. తాను రాజకీయాల్లోకి రాకముందే స్వచ్ఛంద సంస్థలతో దివ్యాంగులకు అనేక కార్యక్రమాలు నిర్వహిం చామన్నారు. బ్యాటరీ సైకిల్స్, కృత్రిమ కాలు, చేతు అవయవాలు అంద జేశామన్నారు. చిన్నారుల్లో జన్యుపర లోపాలను అంగన్ వాడీ సెంటర్లలో ముందస్తుగానే గుర్తించాలన్నారు. వారికి ప్రత్యేకంగా స్పీచ్ థెరపీ, మానసిక వైద్య నిపుణుల ద్వారా చికిత్స అదిస్తే 80 శాతం వ్యాధి బారి నుండి బయటపడే అవకాశాలు ఉంటాయని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం డబుల్ బెడ్ రూం ఇళ్లలో 5శాతం దివ్యాంగులకు రిజర్వేషన్ కల్పించి మంజూరు చేశారన్నారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ వెంకట్ రెడ్డి, జిల్లా సంక్షేమ శాఖ అధికారి జయంతి, ఇంచార్జి %ఙూ% శ్రీమన్నారా యణ, ఉపాధ్యాయ సంఘ జిల్లా అధ్యక్షులు మహేందర్, దివ్యాంగ ప్యారా జెనరల్ సెక్రటరీ ప్రశాంత్, రాష్ట్ర రెడ్ క్రాస్ సొసైటీ ఈసీ మెంబర్ %వ.జ% శ్రీనివాస్ ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా శక్తి- ఉపాధి భరోసా పై సమీక్ష సమావేశం




**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద.**

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

వరంగల్ జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్లో శుక్రవారం డిఆర్డిఓ కౌసల్యాదేవి ఆధ్వర్యంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ప్రజాపాలన విజయోత్సవ%శీ% 2024 సందర్భంగా నవంబర్ 26న ఇందిరా మహిళా శక్తి - ఉపాధి భరోసా పై ఏర్పాటు చేసిన.సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పాల్గొని జిల్లా అభివృద్ధిలో 2025 మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ అభివృద్ధి ఉపాధి పనుల క్యాలెండర్ను రూపొందించుటకు దిశా నిర్దేశం చేయడమైనది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో చేపట్టే పనుల ఎక్కడైతే అవసరం ఉందో అక్కడ ఆ పనులను ఆయా స్కీం ల ద్వారా చేయించాలని, పంచాయతీరాజ్ నిధుల నుంచి చేయించిన పనులను అదేవిధంగా మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో చేపట్టే పనులను ప్రణాళిక బద్ధంగా నిర్వహించాలని అన్నారు.అలాగే ఎక్కడైనా నిధులు దుర్వినియోగం కాకుండా ప్రజలకు ఉపయోగపడే విధంగా పనులు చేపట్టాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లాలోని మండలాలను, గ్రామాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి ఏ గ్రామానికి ఏది అవసరం ఉంటుందో ముందస్తు ప్రణాళికలు తో నివేదికలు తయారుచేసి ప్రభుత్వ నిబంధనల మేరకు పనులు చేపట్టాలని సంబంధిత ఎంపీడీవోలు ఏపీవోలకు సూచించనైనది. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో ప్రతి గ్రామం ఒక గంగాదేవిపల్లిగా రూపు దిద్దుకునేలా ప్రణాళికల రూపొందించి పనులు చేసినట్లయితే హైదరాబాద్ తర్వాత అభివృద్ధి చెందిన ప్రాంతంగా గుర్తించబడుతుందని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎంపీడీవోలను ఎంపీఓ లను ఉద్దేశించి మాట్లాడారు.

నవంబర్ 26న పంచాయితీ రాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో చేపట్టనున్న ఇందిరా మహిళ శక్తి, ఉపాధి భరోసాకింద చేపట్టనున్న వివిధ అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా మండలాలలోని ప్రతి గ్రామం ని సందర్శించి ఏ స్కీముల కింద ఏ పనులు చేపట్టొచ్చు అనేది దానిపైన దిశ నిర్దేశం చేయడమైనది. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ కౌసల్య దేవి, జడ్పీ సీఈఓ రాం రెడ్డి, డిపిఓ కల్పన, జిల్లా ప్రణాళిక అధికారి గోవిందా రాజన్ , సంబంధిత మండలాలఎంపిడివో లు, ఏపీవోలు ఈసీలుహసంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న సౌత్ సెంట్రల్ రైల్వే సికింద్రాబాద్ ఐ జి ఇన్స్పెక్టర్ జనరల్ అరోమాసింగ్ ఠాకూర్.



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళి దేవస్థానాన్ని శుక్రవారం సౌత్ సెంట్రల్ రైల్వే సికింద్రాబాద్ ఐ జి (ఇన్స్పెక్టర్ జనరల్) అరోమాసింగ్ ఠాకూర్ కుటుంబ సమేతంగా అమ్మ వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహింపజేశారు.పూజ అనంతరం ఐ జి అరోమాసింగ్ ఠాకూర్ కుటుంబ సభ్యులకు అర్చకులు, వేద పండితులు మాదాశీర్వచనం నిర్వహించి ప్రసాదములు అందజేయాగా దేవాలయ సహాయ కమిషనర్ కార్యనిర్వహణాధికారి శేషు భారతి అమ్మవారి శేష వస్త్రాలు బహూకరించి, అమ్మవారి చిత్రపటాన్ని బహూకరించారు ఈ కార్యక్రమంలో సౌత్ సెంట్రల్ రైల్వే పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నేడు భద్రాచలం రానున్న మంత్రి పొంగులేటి



భద్రాచలం నీలగిరి వార్త:

రాష్ట్ర రెవెన్యూ, సమాచార గృహనిర్మాణ శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి శనివారం భద్రాచలం పర్యటనకు విచ్చేస్తున్నారు. పర్యటనలో భాగంగా ఉదయం 11 గం లకు శ్రీ సీతారామ చంద్రస్వామి వారి దర్శనం, కరకట్టం నిర్మాణ పనులు, డబుల్ బెడ్రూం ఇళ్ల పరిశీలన అనంతరం సంబధిత జిల్లా అధికారులతో నియోజకవర్గ స్థాయి సమావేశం నిర్వహిస్తారు.

# మానవత్వం చాటుకున్న భద్రాచలం సేవతత్పరులు



భద్రాచలం నీలగిరి వార్త :

చర్ల మండలానికి చెందిన మడకం దీపక్ అనే బాలుడు గత రెండు నెలలుగా అనారోగ్యంతో బాధపడుతూ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు దీపక్ కుటుంబం నిరుపేద కుటుంభం కావడంతో విషయం తెలుసుకున్న డాక్టర్ లయన్ గోళ్ల భూపతిరావు మరియు జిల్లా విజిలెన్స్ కమిటీ మెంబర్ లకావత్ వెంకటేశ్వర్లు బాలుడి కుటుంబానికి ఆర్థిక సాయాన్ని అందజేసారు రాబోయే రోజుల్లో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపడతామన్నారు.

